Prajalakshyam Telugu Daily
# ప్రజాలక్ష్యం
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : గోలి సమ్మిరెడ్డి

సంపుటి: 16 | సంచిక: 347 | కరీంనగర్ | గురువారం 7 మే 2026 | పేజీలు: 12 | వెల: 2.00

## తెలంగాణలో నామినేటెడ్ పోస్టులు భర్తీ

**- బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : తెలంగాణ రాష్ట్రంలో పలు నామినేటెడ్ పోస్టుల భర్తీకి రేవంత్ రెడ్డి సర్కార్ శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో బుధవారం 17 కార్పొరేషన్లకు చైర్మన్లతోపాటు వైస్ చైర్మన్లను నియమించింది. మరికొన్ని కార్పొరేషన్ల చైర్మన్ల భర్తీని ఈ ఏడాది జులైలో చేపడతామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. బ్రహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్‌గా బస్వరాజు శ్రీనివాస్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బండి రమేశ్ నియమితులయ్యారు. వాల్మీకి బోయ

11లో

## రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

**- కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి**

**- మంత్రి సీతక్క డిమాండ్**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండిం చారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలనిఆమె డిమాండ్ చేశారు.కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి



## రైతు డిక్లరేషన్...

# ఓ బోగస్ పత్రం



**- రైతులను వంచించిన రేవంత్, రాహుల్**

**- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు**

**- రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది**

**- కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ**

**- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే... రైతులకు న్యాయం**

**- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం**

**- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వరంగల్, మే 6 : రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు

11లో



## హైదరాబాద్ మెట్రో

# ఫేజ్-2కు ఆమోదం

**- కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంతో ప్రాజెక్ట్**

**- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్**

**- కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి వినతి**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే6 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. దాదాపు అరగంట పాటు భేటీ అయిన ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. మెట్రో రెండో దశకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నట్టు కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రెండో దశ డీపీఆర్‌ను వెంటనే ఆమోదించాలని, శంషాబాద్ ఎయిర్‌పోర్టు-ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్ ను భారత ప్రభుత్వం ? తెలంగాణ

11లో

## విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

**- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి**

**- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన**

**- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం**

**- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ**

**- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత**



(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

చెన్నై, మే 6 : టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేక పోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. మద్దతు ఎమ్మెల్యేలు లేదా పార్టీల జాబితా సమర్పించాలని, అప్పుడే ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానం పలుకుతామని స్పష్టం చేసినట్లు సమాచారం. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు

11లో

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

**- ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు**

**- రౌండ్ టేబులు సమావేశంలో కవిత**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షు రాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య - ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు

11లో



## ధాన్యం కొనుగోళ్లపై

# బిఆర్ఎస్ విష ప్రచారం

**- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచా**

**- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం**

**- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసర ఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోం దన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

11లో

## భద్రతా సలహాదారుగా

# శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

**గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి.శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8వ ఫ్లోర్‌లో ఈ బాధ్యతలను చేపట్టారు.

11లో

## సిఎం పర్యటనలతో

# ట్రాఫిక్ చిక్కులు

**- జనాలను ఇబ్బంది పెట్టొద్దన్న సిఎం**

**- డిజిపి సివి ఆనంద్‌కు ఆదేశాలు జారీ**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : తన కాన్వాయ్ కారణంగా సామాన్యు లకు, ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. తన పర్యటనల సమయంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగ కుండా చూడాలని డీజీపీని సీఎం ఆదేశించారు. ప్రజలను గంటల తరబడి రోడ్లపై నిలిపివేయొద్దని డీజీపీకి సూచించారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా ఎయిర్‌పోర్టు వద్ద ట్రాఫిక్ జామ్‌పై


11లో

## వైద్యారోగ్య శాఖలో

# 18 వేల ఉద్యోగాల భర్తీ

**- నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక**

**- కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సంగారెడ్డి, మే 6 : ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ

11లో

## 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

**- సిఎం అభ్యర్థిపై బిజెపిలో సమాలోచనలు**

**- ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

కోల్‌కతా, మే 6 : పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు

11లో

## రైతులను ముంచి..

# ఇప్పుడు మొసలి కన్నీరు

**- కెసిఆర్ హయాంలో 7వేలమంది రైతుల మరణం**

**- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే నాయిని**



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హనుమకొండ, మే 6 : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఖండించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

11లో





# ప్రజాపాలన కార్యక్రమంతో పెండింగ్ సమస్యల పరిష్కారం

**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**
**- జూన్ 2 నాటికి అందరికీ గృహ జ్యోతి, రేషన్ కార్డులు, ఇతర పథకాల లబ్ధి**
**- కలెక్టర్‌కు మంత్రి ఆదేశం - మంథనిలో టాస్క్ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం, గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన -**
**మంథనిలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వంశీకృష్ణ, కలెక్టర్ కోయ శ్రీహర్ష**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంథని, మే 06 : 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంతో పెండింగ్ సమస్యలు పరిష్కారం అవుతాయని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని ఆర్‌ఆర్ గార్డెన్, గంగాపురిలో 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల 5 నెలలు పూర్తైన సందర్భంగా 'ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక' కింద 99 రోజుల కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి ప్రభుత్వ పథకాల అమలును మరింత మెరుగుపరచడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ 99 రోజుల కార్యక్రమంలో మహిళా సంక్షేమం, విద్యుత్, పౌర సరఫరాలు వంటి అన్ని శాఖలు ప్రజల వద్దకు వెళ్లి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరిస్తాయని తెలిపారు. మంథని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో సుమారు 26 వేల పేద కుటుంబాలు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్నాయని, ఎవరైనా మిగిలి ఉంటే 99 రోజులలోనే వారికి జీరో బిల్లులు వచ్చేలా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.


ప్రతి పేద కుటుంబానికి రేషన్ ద్వారా 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచామని తెలిపారు. అడవి సోమనపల్లిలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నామని, మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు మెరుగుపడ్డాయని పేర్కొన్నారు. నాలుగు మండలాల్లో 18 వేల మంది రైతులు ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా పొందుతున్నారని, గత ప్రభుత్వ ఆర్థిక లోపాలను సరిదిద్దుతూ కూడా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తున్నామని, దీనివల్ల మహిళల ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. మంథనిలో టాస్క్ అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన ఆధునిక నైపుణ్యాలు అందిస్తామని, బీటెక్, ఐటీఐ, డిగ్రీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వారి ఆదాయాన్ని పెంచేందుకు గంగాపురిలో రూ.7.30 కోట్లతో గార్మెంట్ యూనిట్‌కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత 400 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, 4 నెలల్లో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ రహిత పేదలకు ఇళ్లు అందిస్తున్నామని, రాబోయే మూడు సంవత్సరాల్లో ప్రతి అర్హుడికి ఇల్లు కల్పిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, గృహ జ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ వంటి పథకాలలో మిగిలిన అర్హులందరికీ జూన్ 2 లోపు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీఆర్‌ఎస్ పాలనలో జరగని అభివృద్ధిని గత రెండు సంవత్సరాల్లో గణనీయంగా సాధిస్తున్నామని తెలిపారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ సరిగా జరగలేదని, ప్రస్తుతం ప్రజా పాలనలో నాణ్యమైన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ స్థాయి వరకు అందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులతో పాటు సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని, మంథని వంటి ప్రాంతాలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరించి వాటి అమలును మెరుగుపరుస్తోందని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి.శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, కాచే శశి భూషన్, ఏఎంసీ చైర్మన్ కె.వెంకన్న, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యం... : మంత్రి సీతక్క




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ములుగు (ఏటూరునాగారం), మే 6 రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం ఏటూరు నాగారం మండలం కొండాయి గ్రామం లోని ఆశ్రమ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజా దర్బార్ దరఖాస్తుల ఫామ్ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఐటిడిఏ పిఓ లెనిన్ వత్సల్ టోప్పో లతో కలిసి ఆవిష్కరించి, కొండాయి,దొడ్ల,మల్యాల,దొడ్ల కొత్తూరు,గోవిందరాజుల కాలనీ గ్రామాల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రధాన ఉద్దేశంతో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ములుగు జిల్లాలో వినూత్నంగా గ్రామాలలో ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి వడివడిగా గ్రామాలలోని ప్రజల సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరించుకుంటూ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తు చేసుకునే ఫిర్యాదు దారుల కోసం ప్రత్యేకంగా దరఖాస్తు ఫారాన్ని రూపొందించడం జరిగిందని అందులో అర్జీదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చని అన్నారు. కొండాయి గ్రామంలో అర్హులైన 115 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.జంపన్న వాగు ప్రవాహం ఒడ్డున ఎట్టి పరిస్థితుల్లో ఇండ్లను నిర్మించుకోకుండా సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ప్రతిపాదికన ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు.ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో అనేకమంది ఫిర్యాదుదారులు ఎక్కువ సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు,నూతన పెన్షన్ల మంజూరు,అటవీ భూముల సమస్యలు గూర్చి అర్జీలు సమర్పిస్తున్నారని వాటన్నిటిని ప్రణాళిక బద్ధంగా సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి అర్హులైన జాబితా సిద్ధం చేస్తున్నామని,రెండవ విడతలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.అటవీ భూముల పలు సమస్యలు తలెత్తుతున్న తరుణంలో త్వరలోనే అటవీశాఖ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యలను పరిష్కరించే విధంగా విధివిధానాలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భాల్లో జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తిన నేరుగా తమకు తెలియజేయవచ్చని సూచించారు.అధికారులు సమన్వయంతో శక్తి వంచనతో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు.ప్రతి గ్రామానికి ప్రభుత్వ సేవలు నిరంతరాయంగా అందించడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి.,సంపత్ రావు,ఆర్డీవో వెంకటేష్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, తహసిల్దార్లు,ఎంపీడీవోలు, కొండాయి సర్పంచ్ ఆలం మానస,చిన్నబోయినపల్లి,షా పల్లి సర్పంచులు,జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష సేవలు

**- మాల ఎర్రన్నకు ఘన సన్మానం**
**- సింగరేణి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రశంసలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మే 6 : ఇంజనీరింగ్ విభాగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి పనితీరును మెరుగుపరిచిన ఏరియా ఇంజనీర్ మాల ఎర్రన్నకు భూపాలపల్లి సింగరేణి ఏరియాలో ఘన సన్మానం నిర్వహించారు. ఆయన ఏపీహెచ్‌ఎంఈఎల్, విజయవాడకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాల ఎర్రన్నను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, మాల ఎర్రన్న భూపాలపల్లి ఏరియాలో పనిచేసిన కాలంలో సింగరేణి సంస్థ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా ఇంజనీరింగ్ విభాగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి పనితీరులో గణనీయమైన మార్పులు తీసుకువచ్చారని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలోనూ, పనుల నిర్వహణలోనూ ఆయన చూపిన చొరవ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గనుల్లో సాంకేతిక మార్పులు, మౌలిక వసతుల అభివృద్ధి, భద్రతా ప్రమాణాల అమలులో ఆయన పాత్ర కీలకమైందని అభినందించారు. సన్మానానికి ప్రతిస్పందించిన మాల ఎర్రన్న మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో పనిచేసిన అనుభవం తనకు మరపురానిదని, భూపాలపల్లి ఏరియా అధికారుల సహకారం, ఉద్యోగుల మద్దతుతోనే తాను సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానని తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కవీంద్ర, ఏజీఎం (ఐఈడీ) జ్యోతి, ఏసీఎంఓ డాక్టర్ పద్మజ, కేటీకే ఓసీ-3 పీఓ బిక్షమయ్య, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరి రవీందర్, డీజీఎం (ఎఫ్‌ఏ) రాజేశ్వర్, డీజీఎం (క్వాలిటీ) కృష్ణప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేంద్ర కుమార్, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి ఘన విజయం

## భూగర్భ విభాగంలో ప్రథమ బహుమతి సాధించిన రెస్క్యూ జట్టు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6, 2026 : జాంబియా దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూ జట్టు విశేష ప్రతిభ కనబరిచి భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి సాధించింది. ప్రపంచంలోని పలు దేశాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో సింగరేణి విజయకేతనం ఎగురవేసి అంతర్జాతీయ స్థాయిలో మరోసారి తన సామర్థ్యాన్ని నిరూపించింది. రెండు దశాబ్దాల తరువాత ఈ స్థాయిలో బహుమతి సాధించడం విశేషంగా నిలిచింది. ఏప్రిల్ 30 నుంచి మే 5 వరకు జాంబియాలో జరిగిన ఈ పోటీల్లో ఫైర్ ఫైటింగ్, రెస్క్యూ, సాంకేతిక సహాయం వంటి విభాగాల్లో మార్కులు కేటాయించగా, సింగరేణి జట్టు అన్ని అంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలిచింది. ముఫులిరా పట్టణంలోని మోపాని సెంట్రల్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన టెక్నీషియన్ పరీక్షలో సింగరేణికి చెందిన సాయి కృష్ణ కేవలం 52 నిమిషాల్లో పనిని పూర్తి చేసి ప్రతిభ చాటాడు. అలాగే 700 మీటర్ల లోతులో జరిగిన భూగర్భ గని రెస్క్యూ పోటీలో ప్రమాదంలో చిక్కుకున్న ఇద్దరిని కేవలం 52 నిమిషాల్లో గుర్తించి రక్షించడం జట్టు సామర్థ్యాన్ని ప్రతిబింబించింది. సింగరేణి యువ రెస్క్యూ బృందం అప్రమత్తత, క్రమశిక్షణ, సమన్వయంతో తక్కువ సమయంలోనే పనులను పూర్తి చేసి జడ్జీల ప్రశంసలు అందుకుంది. ఈ విజయంపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి జట్టును అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ విజయంతో సంస్థ ప్రతిష్ట మరింత పెరిగిందని పేర్కొన్నారు. అలాగే పోటీల్లో రాణించిన కోల్ ఇండియా సంస్థకు చెందిన జట్లను కూడా అభినందించారు. రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ పోటీల్లో జి. ప్రమోద్ కుమార్, బి. నితిన్ కుమార్, ఎన్. భానుప్రసాద్, ఏ. శ్యాం కుమార్, ఆర్. శ్రీకాంత్, సి.హెచ్. సాయి కృష్ణ, జి. రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. అంతేకాక, ఫస్ట్ ఎయిడ్ విభాగానికి న్యాయ నిర్ణేతగా సింగరేణికి చెందిన డాక్టర్ రాజేశ్వర్‌ను అంతర్జాతీయ నిర్వాహకులు ఆహ్వానించడం సంస్థకు మరో గౌరవంగా నిలిచింది. సింగరేణి జట్టు విజయంపై ఉద్యోగులు, అధికారులు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తిస్తున్నారు.



# నగర నవనిర్మాణంలో భాగస్వాములు కావాలి

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), మే 6 : రామగుండం నవ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పిలుపునిచ్చారు. వార్డు సందర్శనలో భాగంగా బుధవారం 31 వ డివిజన్ భీముని పట్నం, ఆటో నగర్ లో నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నవ నిర్మాణంలో భాగశీగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత కొన్ని రోజులుగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గత 20 ఏళ్లుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో వర్షాకాలంలో వరద నీరు ఇళ్ళలోకి వస్తున్నదని అన్నారు. కాలువలో చెత్త వేయడం మానుకోవాలని అన్నారు. ఇంటిని ఉంచుకున్నంత పరిశుభ్రంగా పరిసరాలను కూడా ఉంచుకోవాలని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు.మురికివాడ రహితంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డివిజన్ లోని మేజర్ కాలువలలో యంత్రాలు, .మనుషులతో పూడిక తొలగించి శుభ్రం చేశారు. కాలువల్లో పెరిగిని చెట్ల పొదలను తొలగించారు. స్థానిక కార్పొరేటర్ షాహెదా ఆసిఫ్ పాషా, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ ఇ గురువీర, టి పి ఎస్ నవీన్, డి.ఇ షాబాజ్ , ఎ ఇ లు జమీల్, తేజస్విని , సానిటరీ ఇన్స్ పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క

**- జిల్లా వ్యాప్తంగా 41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటు**
**- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)





ములుగు, మే 6 : ములుగు జిల్లా కేంద్రంలో విద్యుత్ ఉప కేంద్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ప్రారంభించారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో ములుగు గట్టమ్మ రూ.3.76 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రూ.41 కోట్లతో 12 విద్యుత్ ఉప కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు.ఇప్పటికే 3 ఉప కేంద్రాలను వినియోగంలోకి తీసుకురాగా,మరో ఉప కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు.మిగిలిన ఉప కేంద్రాలు వివిధ దశల నిర్మాణ పనులలో ఉన్నాయని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి, టీఎస్ఎన్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్,ఎస్ఈ బిక్షపతి,డీఈ నాగేశ్వరరావు, స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాలక్ష్యం కథనానికి స్పందన

**- కెరమెరి ఉపాధి హామీ ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు**
**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మే 6: జిల్లాలోని కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ మండల అదనపు ప్రోగ్రాం అధికారి జి.మల్లయ్య, ఇద్దరు సాంకేతిక సహాయకులు బి.అక్యా నాయక్, ఆడే అరవింద్‌లను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తెలిపారు. ప్రజాలక్ష్యం దినపత్రికలో ఏప్రిల్ 22 న ''ఉపాధి హామీలో అక్రమాలు చేయని పనులు చేసినట్లు నిధులు దోచుకుంటున్న ఉద్యోగులు'' అనే కథనం ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. కెరమెరి మండలంలోని కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన పర్కులేషన్ ట్యాంక్ నిర్మాణంలో పలువురు కూలీలు హాజరు కాకున్నా హాజరు అయినట్లుగా నమోదు చేసిన దానిపై అసిస్టెంట్ విజిలెన్స్ అధికారితో గ్రామంలో విచారణ జరిపించి, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లుగా నివేదిక సమర్పించడంతో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉపాధి హామీ విధుల నుండి తాత్కాలికంగా తొలగించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ ప్రోగ్రాం అధికారిగా వలిపిరెడ్డి నగేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌గా నాగోరావు వ్యవహరిస్తారని తెలిపారు.


Prajalakshyam Telugu Daily

ప్రజాలక్ష్యం

తెలుగు దిన పత్రిక

23 Apr 2026 | Editor: Goli Sammi Reddy | Page 2

Source: epaper.prajalakshyam.com

ఉపాధి హామీలో అక్రమాలు - చేయని పనులు చేసినట్లు నిధులు దోచుకుంటున్న ప్రైవేటు ఉద్యోగులు


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, ఏప్రిల్ 22 : [illegible]

# అకాల వర్షాలతో రైతులకు భారీ పంట నష్టం

**- గాలి దుమారాలు, వర్షాలతో మిర్చి రైతుల ఆందోళన**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మంచిర్యాల, మే 6 : ఎండాకాలంలో ఊహించని విధంగా కురుస్తున్న అకాల వర్షాలు, గాలి దుమారాలు రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. ముఖ్యంగా మిర్చి, మొక్కజొన్న,వరి, కూరగాయల పంటలు భారీగా దెబ్బతింటున్నాయి. కోత దశలో ఉన్న పంటలు నేలకూలిపోవడం, తడిసిపోవడం వల్ల రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఏర్పడుతోంది.మిర్చి రైతుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఎండలో ఆరబెట్టిన మిర్చి వర్షాలకు తడిసి రంగు మారిపోవడం,నాణ్యత తగ్గిపోవడం వల్ల మార్కెట్‌లో సరైన ధర దక్కడం లేదు. ఒకవైపు ప్రకృతి వైపరీత్యం, మరోవైపు పెట్టుబడి భారం రైతును ఆర్థికంగా కుంగదీస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉంది. పంట నష్టాన్ని అంచనా వేసి తక్షణ పరిహారం అందించాలి. నష్టపోయిన రైతులకు వడ్డీ లేని రుణాలు, విత్తన సబ్సిడీలు, ఎరువుల సహాయం కల్పించాలి. పంట బీమా పథకాలను వేగంగా అమలు చేసి రైతులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో పర్యటించి రైతులకు తగిన సూచనలు ఇవ్వాలి. వాతావరణ హెచ్చరికలను ముందుగానే రైతులకు చేరవేసే విధంగా ప్రత్యేక వ్యవస్థను బలోపేతం చేయాలి. పంటలను రక్షించే నిల్వ గోదాములు, ఆరబెట్టే వేదికలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం కూడా అవసరం. రైతు బలంగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుంది. ప్రకృతి విపత్తుల సమయంలో రైతుకు అండగా నిలవడం సమాజం, ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. రైతు కన్నీరు ఆగినప్పుడే గ్రామీణ భారతం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుంది.




# యువత నైపుణ్యాభివృద్ధితోనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**- పరిశ్రమలకు అనుగుణంగా నైపుణ్యాల పెంపు టాస్క్ కేంద్రం లక్ష్యం -రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు - యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాల కోసం టాస్క్ ఆధ్వర్యంలో కేంద్రం ఏర్పాటు - డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా రంగాల్లో శిక్షణ లభ్యం - మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంథని, మే 06 : యువత నైపుణ్యాభివృద్ధితోనే తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమవుతుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి ఉపాధి అవకాశాలను పెంపొందించాలనే లక్ష్యంతో టాస్క్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మల్టీమీడియా, ఆడియో విజువల్ రంగాల్లో శిక్షణ అందించబడుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమంలో భాగంగా కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ సహకారంతో యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంథని వంటి ప్రాంతాలకు పరిశ్రమలను తీసుకురావడం సవాలుతో కూడుకున్నదని, ఇక్కడి యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, దీనిని సాధించడానికి యువతలో నైపుణ్యాలను పెంపొందించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేశారు. మన విద్యార్థులకు మంచి అకడమిక్ పరిజ్ఞానం ఉన్నప్పటికీ పరిశ్రమలకు అవసరమైన కొన్ని నైపుణ్యాలలో లోపాలు ఉన్నాయని, వాటిని అధిగమించేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించామని తెలిపారు. మంథనిలోని టాస్క్ కేంద్రం కూడా ఇదే విధంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను యువతలో పెంపొందించి వారికి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుందని వివరించారు. టాస్క్‌లో నమోదు చేసుకుని పలు శిక్షణ కోర్సులు పూర్తి చేసిన అనేక మంది విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీల్లో మంచి వేతనాలతో ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇక్కడ మంచి కంపెనీలు శిక్షణ అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జేఎన్టీయూ మంథనిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చిందని, ప్రతి విద్యార్థి భవిష్యత్తు తన బాధ్యతగా భావిస్తున్నానని, క్రమశిక్షణతో శిక్షణ పొందాలని సూచించారు. అలాగే మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందగలరని అన్నారు. గంగాపురిలో రూ. 7.3 కోట్ల వ్యయంతో ప్లగ్ అండ్ ప్లే గార్మెంట్స్ యూనిట్‌కు ఈరోజు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇది పూర్తయిన తర్వాత ఒకేసారి 400 మంది మహిళలకు శిక్షణ అందించవచ్చని, ఇది విజయవంతమైతే మరో యూనిట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి నిరుద్యోగ యువకుడు కష్టపడే మనస్తత్వాన్ని కలిగి ఉండాలని, కష్టాలను ఎదుర్కొన్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని గుర్తుంచుకోవాలని సూచించారు.

మంథని పట్టణానికి అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో కూడిన శిక్షణ కేంద్రాలను తీసుకురావడమే లక్ష్యంగా టాస్క్ అడ్వాన్స్‌డ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అనేక ఉద్యోగాలు మార్పులకు లోనవుతున్నాయని, మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే యువత తప్పనిసరిగా ఏఐ వంటి ఆధునిక నైపుణ్యాలను అభ్యసిస్తూ కొత్త సాంకేతికతలను స్వీకరించాలని సూచించారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ టాస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకుని నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలను పొందాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్, మున్సిపల్ చైర్మన్ వి.శ్రీనివాస్, మినిమమ్ వేజెస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్, టాస్క్ చైర్మన్ నితిన్ కుమార్ రెడ్డి, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్ సంస్థ డైరెక్టర్ రాజీవ్ త్రివేది, ఏఎంసీ చైర్మన్ కె.వెంకన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి

**- ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి - రైతులకు సమస్యలు ఉంటే వెంటనే 7995050789 కు సంప్రదించాలి... - జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ - వివిధ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మే 06 : వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని, ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ వివిధ మండలాలలో విస్తృతంగా పర్యటించారు. గంగారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుత వేసవికాలం నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్, వారిగా వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని, ఓ ఆర్ ఎస్, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరం ఉన్నచోట మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, జిల్లాలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించి, మాత, శిశు మరణాలను తగ్గించాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు, హిట్ వే పై ప్రజలకు అవగాహన కల్పించలన్నారు. అమనగల్, పర్వతగిరి గ్రామాలలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలను సందర్శించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం కొనుగోలు చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని, ప్రస్తుతం అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున వ్యవసాయ శాఖ అధికారులు రైతులను అప్రమత్తం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని, త్రాగునీరు, టెంట్, చైర్స్ వైద్య సేవలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు, సహకార 151, ఐకెపి 53, మెప్మా1, గిరిజన కార్పొరేషన్ 8 శాఖల ఆధ్వర్యంలో మొత్తం 213 కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటివరకు 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. జిల్లా లక్ష్యం పూర్తి చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోళ్ల లో రైతులను ఇబ్బంది పెట్టితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి తద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లు, రవాణా సంబంధిత విషయాలలో సమస్యలు ఉంటే వెంటనే 7995050789 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, తహసిల్దార్లు, బాలకిషన్, రాజేశ్వరరావు, ఎంపీడీవో వైష్ణవి, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దు



**- ఐకెపి కేంద్రం వద్ద డిసిసి చీఫ్, శివసేన రెడ్డికి రైతులు మొర...**
**- రైతుల కోసం వెంటనే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారం**
**- వనపర్తి జిల్లా డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడ ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మే 6 : ప్రజాపాలన ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, రైతులకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులకు ఉందని, వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలని డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు బుధవారం వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో ఐకెపి సెంటర్ల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు పిలవడంతో ఆయన సందర్శించారు. ఐకెపి సెంటర్ల నిర్వహణ తీరును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఐకెపి, మెప్మా, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే దళారులు తరువు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని రైతులు విన్నవించడంతో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభితో చరవాణిలో మాట్లాడి పలు సమస్యలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం చిత్తదేవులతో పనిచేస్తుందని చిన్నచిన్న పొరపాట్లు ఉంటే వెంటనే సరి చేయాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకుండా పనిచేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంటు, తేమ శాతానికి సంబంధించిన పరికరాలు , వర్షం వస్తే ధాన్యం తడవకుండా ముందస్తు ప్రణాళికలతో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ పుష్పలత శివకుమార్, ఉపసర్పంచ్ పోల్లికమ్మ, రైతులు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# బ్యాంకులు సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, మే 06 : రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలనివ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం నాడు మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని మార్కెట్ యార్డులో బ్యాంకు ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు, సహకార సంఘాలు - ఎఫ్.పీ.ఓ ల ద్వారా రైతులకు సేవలు, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి, అదనపు కలెక్టర్ మెంచు నాగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్ గోపి మాట్లాడుతూ రైతులు బ్యాంకుల ద్వారా, సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను, సేవలను సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. గత దశాబ్ద కాలం నుండి పోల్చుకుంటే ఇప్పుడు తెలంగాణలో వరి సాగు మరియు యూరియా వాడకం అనేది రెట్టింపు అయిందన్నారు. రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకొని సిఫారసు చేయబడిన ఎరువులను మోతాదులో మాత్రమే వాడవలసిందిగా కోరారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మరియు వ్యవసాయ శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట మార్పిడి పనిచేసుకొని తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిలొచ్చే పంటలను సాగు చేయాలని కోరారు. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేందుకు సహకార సంఘాల కృషి ఎంతో ఉందని, రైతుల సంక్షేమానికి రుణాలు ఇవ్వడం, సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు అందజేయడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేలను కాపాడుకోవాలంటే ఆర్గానిక్ వ్యవసాయంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లా పిఎండిడీకేవై కు ఎంపికవడంతో రైతులు వ్యవసాయం, అనుబంధ రంగాల్లో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించే అవకాశం ఉందన్నారు.



# తడిసిన ధాన్యం కూడా మద్దతు ధరతో కొనుగోలు

**- అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా ప్రత్యేక చర్యలు**
**- ధాన్యం రవాణా, హమాలీలు, గన్నీ బ్యాగులపై సమగ్ర ఏర్పాట్లు చేయాలి**
**- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి శ్రీధర్ బాబు**
**- మంథని మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించిన మంత్రి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మంథని, మే 06 : ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా రైతులు నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథని మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ ద్వారా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా కల్పించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రవాణా ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లారీలు, హమాలీల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైనమేర గన్నీ బ్యాగులు, టార్పాలిన్ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు నష్టం కలగకుండా ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట మంథని ఆర్డిఓ సురేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

**- రైతులను ఆదుకుంటాం - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



రామగుండం, మే 6 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అకాల వర్షానికి తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు అధైర్యపడవద్దని నేనున్నానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. బుధవారం అంతర్గాం పాలకుర్తి మండలాల్లోని కుక్కల గూడూర్, మద్దిరాల, పొట్యాల, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఐకెపి కేంద్రాలలో అకాల వర్షానికి కలిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులకు భరోసా కల్పించి మాట్లాడారు. తడిసిన ధాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలను మండల అధికారులు పూర్తి వివరాలను నమోదు చేసి రైతులకు తగిన సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టాన్ని నివారించే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మనో ధైర్యాన్ని కల్పిస్తూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం తహసిల్దార్ తూమ్ రవీందర్ పటేల్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగయ్య, పార్టీ రెండు మండలాల కోఆర్డినేటర్ గాదె సుధాకర్, మండల కాంగ్రెస్ నాయకులు నక్క రాజ్ కుమార్ యాదవ్, జూల లింగయ్య, పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# తడిసిన వడ్లను బేషరతుగా కొనుగోలు చేయాలి

**విజయ సారధి సిపిఐ జిల్లా కార్యదర్శి**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మే 06 : ధాన్యపు కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలతో తడిసిన వడ్లను బేషరతుగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారధి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం కురవి మండలంలోని దాన్యపు కొనుగోలు కేంద్రాలను సిపిఐ బృందం సందర్శించి, అకాల వర్షాలతో ఇబ్బందులకు గురైన రైతాంగాన్ని పరామర్శించి వారు మాట్లాడుతూ సకాలంలో గన్ని బ్యాగులను లారీలను అందుబాటులో ఉంచకపోవడం, సరిపడ టార్ఫాలిన్ లను అశీదించకపోవడం వలన అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురైనరని, కాంటలు అయిన బస్తాలు తడిసిన వాటిని వెంటనే లారీల్లో తరలించాలని స్వయానా కలెక్టర్ చెప్పిన వాటిని తరలించక పోగా తిరిగి రైతులచే వాటిని ఆరబెట్టించడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీలం వెంకన్న మృతికి ప్రభుత్వం 20 లక్షల ఎక్సగ్రేసీయా ఇవ్వాలి ఇటీవల సూదనపల్లి గ్రామం ధాన్యపు కొనుగోలు కేంద్రశీలో టార్ఫాల్ను కప్పుతున్న హమాలి కార్మికుడు పిడుగుపాటుకు గురై మృతి చెందిన వెంకన్నకు ఘన నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు. వెంకన్న కుటుంబానికి 20 లక్షల ఎక్స్రేషియా, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నెల్లూరు నాగేశ్వర్రావు, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, పాల్గొన్నారు.




# ఈనెల 8న సంగారెడ్డి తారా డిగ్రీ కాలేజ్‌లో మెగా జాబ్ మేళా

**- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మే 06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల08న(శుక్రవారం)రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాతిప్రాదికన సంగారెడ్డి జిల్లా తారా డిగ్రీ కాలేజ్ లో మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందనీ, దీనికి సంబందించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గల ఎంపిడిఓలు, పంచాయత్ సెక్రటరీల ద్వారా గ్రామాలలో చాటింపు చేయించాలని, మెదక్ జిల్లాలో గల గ్రామాలలో ఉన్న నిరుద్యోగ యువత ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. satg.telangana.gov. in/prajapalana 3 వెబ్ సైట్ ద్వారా నమోదు చేసుకొని 08-05-2026 రోజున సంగారెడ్డి జిల్లా లో గల తారా డిగ్రీ కాలేజ్ లో జరిగే మెగా జాబ్ మేళాలో పాల్గొనాలని చెప్పారు.

ప్రజాలక్ష్యం
సంపాదకీయం

## మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్ధంగా ఉం డాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం.తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడి తే ప్రజలు క్షమించరని గుర్తించాలి.విపక్షనేత కూడా మతిభ్ర మించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యాంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు. ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లా డాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడు తూ.. రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంల తోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్విని యోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొ చ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచు కోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత ఊరట నిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నదిక ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవు తుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెంగాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరం గా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశా న్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

# పెరియార్ వారసత్వం.. విజయ్ వ్యూహం

# తమిళనాడు రాజకీయ ముఖచిత్రం

## వారసత్వానికి చరమగీతం.. యువతకు నీరాజనం: తమిళనాడులో విజయ్ సృష్టించిన రాజకీయ సునామీ



రామకిష్టయ్య సంగన భట్ల
9440595494



దక్షిణ భారత రాజకీయ యవనికపై తమిళనాడు ఒక ప్రత్యేకమైన, చైతన్య వంతమైన ప్రయోగశాలగా భాసిల్లు తోంది. సామాజిక న్యాయం, భాషాభిమానం, ఆత్మగౌరవ పోరాటాలు కలగలిసిన ఈ రాష్ట్ర రాజకీయ ప్రస్థానం భారత ప్రజాస్వామ్యానికే ఒక దిక్సూచి. 1952లో ప్రారంభమైన తొలి ఎన్నికల నుంచి నేటి వరకు ఈ గడ్డపై జరిగిన రాజకీయ మార్పులు కేవలం అధికార మార్పిడికి పరిమితం కాకుండా, ఒక సామాజిక విప్లవంగా సాగాయి. తొలినాళ్లలో జాతీ య పార్టీల ఆధిపత్యం నుంచి ప్రాంతీయ పార్టీల ఏకఛత్రాధిపత్యం వరకు, ఇప్పుడు సినీ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెత్రి కజగం (టి వి కె) ద్వారా ఒక బలమైన మూడవ శక్తి ఆవిర్భావం వరకు తమిళనాడు రాజకీయ చరిత్ర ఒక అద్భుతమైన మలుపుల సమాహారం. ఈ పరిణామాలను విశ్లేషిస్తే, ఇక్కడి రాజకీయాలు కేవలం ఎన్నికల చుట్టూ కాకుండా సామాజిక-సాంస్కృతిక పునాదులపై నిర్మితమ య్యాయని స్పష్టమవుతుంది.

స్వాతంత్ర్యానంతర తొలి దశాబ్దాల్లో తమిళనాడు (అప్పటి మద్రాస్ రాష్ట్రం) రాజకీయాలు భారత జాతీయ కాంగ్రెస్ అదుపులో ఉండేవి. చక్రవర్తి రాజగోపాలాచారి (రాజాజీ), కె. కామరాజ్ వంటి ఉద్దండుల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ 1952, 1957, 1962 ఎన్నికల్లో వరుస విజయాలు సాధించింది. ముఖ్యంగా కామరాజ్ హయాంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు, మధ్యాహ్న భోజన పథకం వంటి సంస్కరణలు వచ్చాయి. అయితే, అప్పటికే తెరవెనుక ఒక సామాజిక నిరసన జ్వాల రగులుతోంది. ఈ.వి.రామస్వామి నాయక్కర్ (పెరియార్) ప్రారంభించిన 'ఆత్మగౌరవ ఉద్యమం' బ్రాహ్మణేతర వర్గాల్లో చైతన్యాన్ని రగిల్చింది. 1944లో జస్టిస్ పార్టీని 'ద్రావిడర్ కజగం' (డి కె)గా మార్చిన పెరియార్, ద్రావిడ అస్తిత్వాన్ని, హిందీ వ్యతిరేకతను ఒక ప్రధాన అజెండాగా మార్చారు. రాజకీయాల్లోకి రాకుండా సామాజిక మార్పు కోసమే పనిచేస్తానని పెరియార్ ప్రకటించినప్పటికీ, ఆయన శిష్యుడు సి.ఎన్. అన్నాదురై మాత్రం ప్రజాస్వామ్య పద్ధతిలో అధికారాన్ని చేపట్టి సిద్ధాంతాలను అమలు చేయాలని భావించారు. ఈ భావజాల ఘర్షణ ఫలితంగానే 1949లో ద్రావిడ మున్నేట్ర కజగం (డిఎంకె) ఆవిర్భవించింది. 1967 ఎన్నికలు తమిళనాడు చరిత్రలో ఒక వాటర్ షెడ్ మూమెంట్. హిందీ వ్యతిరేక ఉద్యమాలు, భాషా స్ఫూర్తిని రగిలించిన అన్నాదురై నేతృత్వంలోని డిఎంకె, కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి అధికారాన్ని దక్కించుకుంది. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీని ఓడించి స్పష్టమైన మెజారిటీ సాధించడం ఇదే ప్రథమం. అన్నాదురై ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, రాష్ట్రానికి 'తమిళనాడు' అని పేరు పెట్టడం, ద్విభాషా సూత్రాన్ని అమలు చేయడం వంటి నిర్ణయాలు ద్రావిడ రాజకీయాలకు గట్టి పునాది వేశాయి. అయితే, 1969లో ఆయన అకాల మరణం తర్వాత ఎం. కరుణానిధి పార్టీ బాధ్యతలు చేపట్టి, ద్రావిడ సిద్ధాంతాన్ని పరిపాలనతో మేళవించారు. ఈ క్రమంలోనే సినీ రంగానికి, రాజకీయాలకు మధ్య ఉన్న అవినాభావ సంబంధం మరింత బలపడింది. ఎం.జి. రామచం ద్రన్ (ఎంజిఆర్) అద్భుతమైన సినీ వ్యక్తిత్వం డిఎంకెకు వెన్నెముకగా నిలిచింది. కానీ, కరుణానిధితో విభేదాల కారణంగా 1972లో ఎంజిఆర్ బయటకు వచ్చి 'అన్నా ద్రావిడ మున్నేట్ర కజగం' (ఏఐఏడీ ఎంకే)ను స్థాపించారు.

ఎంజిఆర్ స్థాపించిన ఆల్ ఇండియా అన్నా డిఎంకె రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టించింది. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన అగ్రగామిగా నిలిచారు. 1977 నుంచి 1987లో ఆయన మరణించే వరకు తమిళనాడులో ఎంజిఆర్ ప్రభంజనం కొనసాగింది. ఆయన మరణానంతరం జయలలిత పార్టీ పగ్గాలు చేపట్టి, 'అమ్మ'గా నీరాజనాలు అందుకున్నారు. దశాబ్దాల పాటు తమిళనాడు రాజకీయాలు కరుణానిధి, జయలలిత అనే ఇద్దరు దిగ్గజాల చుట్టూనే తిరిగాయి. ఒకసారి డిఎంకె, మరోసారి ఏఐఏడిఎంకె అన్నట్లుగా సాగిన ఈ ద్విపాక్షిక ఆధిపత్యం రాష్ట్రంలో మూడవ శక్తికి తావు లేకుండా చేసింది. కానీ, 2016లో జయలలిత, 2018లో కరుణా నిధి మరణం తర్వాత రాష్ట్రంలో ఒక రకమైన నాయకత్వ శూన్యత ఏర్పడింది. స్టాలిన్ డిఎంకె పార్టీని సమర్థంగా నడిపిస్తున్నప్పటికీ, ఏఐఏడిఎంకెలో చీలికలు, అంతర్గత కలహాలు సంప్రదాయ ఓటర్లను ప్రత్యామ్నాయం వైపు చూసేలా చేశాయి. ఇదే తరుణంలో కమల్ హాసన్ వంటి వారు ప్రయత్నించినా, ప్రజలు ఒక బలమైన, సుదీర్ఘ కాలం నిలబడే శక్తి కోసం నిరీక్షించారు.

ఈ చారిత్రక నేపథ్యంలోనే సినీ నటుడు విజయ్ రాజకీయ రంగప్రవేశం ఒక సంచలనంగా మారింది. తమిళనాడులో 'తళపతి'గా కోట్లాదిమంది అభిమానాన్ని చూరగొన్న విజయ్, 'తమిళగ వెత్రి కజగం' (టివికె) అనే పార్టీని స్థాపించి, మొదటి నుంచీ చాలా స్పష్టమైన వైఖరిని అవలంబించారు. ఆయన రాజకీయ ప్రవేశం కేవలం సినిమాల నుంచి వచ్చిన క్రేజ్ మీద మాత్రమే కాకుండా, క్షేత్రస్థాయిలో ఉన్న అభిమాన సంఘాల (విజయ్ మక్కల్ ఇయక్కం) పటిష్టమైన యంత్రాంగంపై ఆధారపడి జరిగింది. విజయ్ తన తొలి బహిరంగ సభలోనే తన భావజాలాన్ని స్పష్టం చేశారు. పెరియా ర్ చూపిన సామాజిక న్యాయం, అన్నాదురై చెప్పిన ప్రాంతీయ స్వయంప్రతిపత్తి, మరియు అవినీతి రహిత పాలనను తన లక్ష్యాలు గా ప్రకటించారు. ఎటువంటి కూటములకు తలొగ్గకుండా, స్వతం త్రంగా పోటీ చేయాలనే ఆయన నిర్ణయం రాజకీయ విశ్లేషకులను సైతం ఆశ్చర్యపరిచింది.

తాజా ఎన్నికల ఫలితాలు గమనిస్తే, తమిళనాడు ఓటర్లు మార్పును కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో మేజిక్ ఫిగర్ 118 కాగా, విజయ్ నేతృత్వంలోని టి వి కె ఏకంగా 108 స్థానాలను కైవసం చేసుకోవడం ఒక అసాధారణ పరిణామం.ఆరుదశాబ్దాల ద్రావిడపార్టీలఆధిపత్యానికి ఇది గట్టి హెచ్చరిక.118 స్థానాలకు కేవలం పది స్థానాల దూరంలో నిల బడటం అంటే, తమిళ ప్రజలు ఆయన నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనం. ఈ విజయానికి ప్రధాన కారణం యువత. తమిళనాడులోని 18-35 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లలో అత్యధిక శాతం విజయ్ వైపు మొగ్గు చూపారు. నిరుద్యోగం, విద్యా రంగంలో సంస్కరణలు, మరియు పారదర్శకమైన పాలనపై ఆయన ఇచ్చిన హామీలు యువతను కదిలించాయి. అలాగే, సోషల్ మీడియాను ప్రచార అస్త్రంగా వాడుకోవడంలో ఆయన పార్టీ అత్యంత నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

మరోవైపు, సంప్రదాయ పార్టీలైన డిఎంకె, ఏఐఏడిఎంకెలు తమ ఓటు బ్యాంకును కాపాడు కోవడంలో కొంత తడబడ్డాయి. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత మరియు ప్రతిపక్ష పార్టీలో ఉన్న నాయకత్వ లోపం విజయ్‌కు సానుకూలంగా మారాయి. విజయ్ తన ప్రసంగాల్లో ద్రావిడ సిద్ధాంతాన్ని గౌరవిస్తూనే, ఆ సిద్ధాంతం పేరుతో జరుగుతున్న కుటుంబ పాలనను, అవినీతిని ఎండగట్టడం సామాన్య ప్రజలను ఆకట్టుకుంది. ద్రావిడ భావజాలం అంటే కేవలం రాజకీయ అధికారం కాదని, అది ప్రజల జీవన ప్రమాణాలను పెంచే సాధనమని ఆయన చేసిన వాదన కొత్త చర్చకు దారితీసింది. అయితే, 108 స్థానాల వద్ద ఆగిపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం కోసం ఆయన ఇతర చిన్న పార్టీల మీద లేదా స్వతంత్రుల మీద ఆధారపడాల్సి ఉంటుంది. ఇది ఆయనకు రాజకీయ పరిణతిని పరీక్షించే సమయం.

భవిష్యత్తు సవాళ్లను పరిశీలిస్తే, కేవలం సినిమాల ద్వారా వచ్చిన ఇమేజ్ రాజకీయాల్లో సుదీర్ఘకాలం మనుగడ సాగించడానికి సరిపోదు. ఎంజీఆర్, జయలలిత వంటి వారు తమ పరిపాలనా దక్షతతో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు. విజయ్ కూడా ఇప్పుడు తన పార్టీని ఒక పటిష్టమైన రాజకీయ వ్యవస్థగా మార్చాల్సి ఉంది. శాసనసభలో 108 మంది సభ్యులను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యలపై పోరాడటం ఆయన ముందున్న తక్షణ కర్తవ్యం. ఒకవేళ సంకీర్ణ ప్రభుత్వం వైపు వెళ్లాల్సి వస్తే, తన సొంత సిద్ధాంతాలను పక్కన పెట్టకుండా పాలన సాగించడం ఒక కత్తి మీద సాము వంటిదే. తమిళనాడు ప్రజలు చాలా విజ్ఞత కలిగిన వారు. వారు మార్పును ఆహ్వానించారు, కానీ ఆ మార్పు నిలకడగా ఉండాలని కోరుకుంటారు.

చివరగా...తమిళనాడు రాజకీయ చరిత్రలో ఒక సుదీర్ఘమైన వృత్తం పూర్తయి కొత్త వృత్తం మొదలైంది. కాంగ్రెస్ నుంచి ద్రావిడ పార్టీలకు, ద్రావిడ పార్టీల అంతర్గత పోటీ నుంచి ఇప్పుడు ఒక సరికొత్త నాయకత్వానికి అధికారం చేరడం ప్రజాస్వామ్య బలాన్ని సూచిస్తుంది. విజయ్ సాధించిన ఈ విజయం కేవలం ఒక వ్యక్తి గెలుపు కాదు, అది తమిళ సమాజంలో గూడుకట్టుకున్న మార్పు ఆకాంక్షకు ప్రతిరూపం. 108 స్థానాల గెలుపుతో ఆయన రాష్ట్ర రాజకీయాల్లో తిరుగులేని 'కింగ్ మేకర్' లేదా 'కింగ్'గా అవతరించారు. ఈ కొత్త అధ్యాయం తమిళనాడును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందా లేదా రాజకీయ అస్థిరతకు దారితీస్తుందా అనేది కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనా, ద్రావిడ గడ్డపై మరోసారి ఒక వెండితెర సూర్యుడు రాజకీయ దిక్సూచిగా మారడం తమిళనాడు ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పింది.

**- వ్యాసకర్త : సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్.**

# టివికెకు తమిళ కాంగ్రెస్ మద్దతు





**- ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ ప్రకటన**
**- తిరుచ్చి సీటును వదులుకోబోతున్న విజయ్**
**- ఆ స్థానంలో త్రిష పోటీ అంటూ సోషల్ మీడియా ప్రచారం**

(ప్రజాలక్ష్యం న్యూస్ బ్యూరో)

చెన్నై,మే 6 : తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు టీవీకే పార్టీకి కాంగ్రెస్ అధికారిక మద్దతు ప్రకటించింది. బేషనరతుగానే ఈ మద్దుతును తెలిపింది. విజయ్ కోరకముందే కాంగ్రెస్ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యంగా ఉంది. ఎక్కడ అన్నడిఎంకెను కలుపుకుంటారో అన్న భయం కాంగ్రెస్‌లో ఉంది. అందుకే విజయ్ నేతృత్వంలోని టీవీకేకు మద్దతు తెలుపుతూ ఏఐసీసీ తమిళనాడు ఇన్‌ఛార్జ్ గిరీశ్ చోడంకర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. మతతత్వ శక్తులను కూటమిగా దూరంగా ఉంచాలనే ప్రధాన లక్ష్యం తోనే ఈ మద్దతు ఇస్తున్నట్లు గిరీశ్ చోడంకర్ వెల్లడించారు. తమిళనాడులో లౌకిక, అభ్యుదయ, సంక్షేమ ప్రభుత్వాన్ని అందించడమే తమిళనాడు ప్రజల తీర్పు ఉద్దేశమని గిరీశ్ వ్యాఖ్యానించారు. కేవలం ప్రభుత్వ ఏర్పాటుకే కాకుండా భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలు, లోక్‌సభ, రాజ్యసభ ఎన్నికల్లోనూ టీవీకేతో కలిసి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. దీంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణాలకు కాంగ్రెస్-టీవీకే పొత్తు తెరలేపినట్లు అయ్యింది. తమిళగ వెత్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు అందించాలని భారత జాతీయ కాంగ్రెస్‌ను అధికారికంగా కోరారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో టీవీకేకి తమ పూర్తి మద్దతు అందించాలని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, కాంగ్రెస్ శాసనసభ పక్షం నిర్ణయించాయి. భారత రాజ్యాంగంపై విశ్వాసం లేని ఏ మతతత్వ శక్తులను కూడా ఈ కూటమిలో చేర్చుకోకుండా టీవీకే దూరంగా ఉంచాలి. ఈ షరతుపైనే మా మద్దతు ఆధారపడి ఉంటుంది. రాబోయే సంవత్సరాల్లోనూ, దశాబ్దాల్లోనూ పెరియార్ సామాజిక న్యాయ ఆదర్శాలకు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ ఆదర్శాలకు దృఢమైన నిబద్ధతతో కట్టుబడి ఉంటాం. తమిళనాడులో పెరుంతలైవార్ కామరాజ్ హయాం నాటి రోజులను తిరిగి తీసుకురావడానికి టీవీకే, తమిళనాడు కాంగ్రెస్ మధ్య ఏర్పడిన ఈ కూటమి కృషి చేస్తుంది' అని ప్రకటనలో కాంగ్రెస్ ప్రస్తావించింది. ఇకపోతే టివికె గురువారం ప్రభుత్వ పగ్గాలు చేపట్టనుంది. ఈ క్రమంలో టాలీవుడ్, కోలీవుడ్‌లో గ్లామర్‌కు ప్రతీకగా నిలిచిన త్రిషా కృష్ణన్ రాజకీయ రంగప్రవేశం చేయబోతుందా? ప్రస్తుతం తమిళ రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్‌గా మారింది. టీవీకే అధినేత విజయ్ తీసుకోబోతున్న నిర్ణయాలు, జరుగుతున్న అంతర్గత చర్చలు ఈ ఊహాగానాలకు మరింత ఊపునిస్తున్నాయి. అద్భుతమైన రాజకీయ అరంగేట్రంతో తిరుచిరాపల్లి(తిరుచ్చి) ఈస్ట్, పెరంబూర్ నియోజకవర్గాల్లో ఘన విజయం సాధించిన విజయ్.. ఇప్పుడు ఒకచోట రాజీనామా చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి రాజీనామా చేసి, పెరంబూర్ నియోజకవర్గాన్ని అట్టిపెట్టుకోనున్నట్టు తెలుస్తోంది. ఖాళీఅయ్యే ఆ స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్న దానిపై టీవీకేలో చర్చలు జోరందుకున్నాయి. అంతకంటే ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద డిబేట్సే నడుస్తున్నాయి. టీవీకే ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తెలియదు గానీ.. సోషల్ మీడియాలో నెటిజన్లు మాత్రం బైపోల్ టికెట్ త్రిషకే అని కమిట్ అయిపోతున్నారు. సీఎం అవుతానంటూ గతంలో త్రిష కామెంట్స్ చేయడం.. ఇప్పుడు త్రిష రిలేషన్‌షిప్‌లో ఉన్నట్లుగా చెబుతున్న విజయ్ పార్టీ టీవీకే గెలుపొందడం.. విజయ్ పోటీ చేసిన రెండింటిలో ఒక చోట బైపోల్ వచ్చే అవకాశం ఉండటం.. వెరసి పరిస్థితులన్నీ త్రిష తన కలను నెరవేర్చుకునేందుకు సహకరిస్తున్నాయా? అని నెట్టింట పెద్ద చర్చే నడుస్తోంది. ప్రస్తుతానికి త్రిష తాను కలగన్నట్లుగా సీఎం అయ్యే అవకాశం లేదుగానీ.. విజయ్ తిరుచ్చి స్థానానికి రాజీనామా చేస్తే మాత్రం.. ఆ స్థానాన్ని త్రిషకు ఇస్తారని.. ఆమెను గెలిపించుకుని ప్రభుత్వంలో కీలక పోస్ట్ ఇస్తారనే ప్రచారమైతే జోరుగా సాగుతోంది. మొత్తంగా.. త్రిష నిజంగానే ఎన్నికల బరిలోకి దిగుతుందా? టీవీకే ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తుందా? లేక ఇవన్నీ కేవలం ఊహాగానాలుగానే మిగిలిపోతాయా? అన్నది తేలాలంటే మరికొంత కాలం వేచి చూడాల్సిందే.





# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా



**- యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం - టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు - మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు, 4 వేల ఉద్యోగ అవకాశాలు - డీఈఈటీ ద్వారా యువతకు ఉద్యోగ అనుసంధానం - రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు - పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మందికి మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు - మెగా జాబ్ మేళాలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, - ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీహర్ష**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పెద్దపల్లి, మే 06 : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా ప్రభుత్వం మెగా జాబ్ మేళా నిర్వహిస్తోందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు. నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్, ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు. ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్టులు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరారని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్-1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం సాంకేతిక రంగంలో మార్పులు వేగంగా జరుగుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ నైపుణ్యాల మధ్య సరిపోలిక సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, టాస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న టాస్క్, ఏటీసీ వంటి వనరులను సద్వినియోగం చేసుకుని మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించాలన్నారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీ-హబ్ ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాను పరిశ్రమల శాఖ, టాస్క్ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 77 కంపెనీల వరకు మెగా జాబ్ మేళాలో రిజిస్టర్ కావడం జరిగిందని, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగం వంటి వివిధ రంగాలలోని కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. నేడు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ కావడం జరిగిందని, 647 మంది యువతకు అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేశామని అన్నారు. అగ్ని వీర్, పోలీస్ ఉద్యోగుల ఎంపికలో ఆసక్తిగల నిరుద్యోగ యువతకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాను సమర్థవంతంగా నిర్వహించడంలో సహకరించిన డీఈఈటి, టాస్క్, ఐటీ శాఖ అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. యువత సంక్షేమంతోనే 'తెలంగాణ రైజింగ్' సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడాఅనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం,మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రిని కోరారు. సింగరేణి, ఎన్టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




వికారాబాద్, మే 6 : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే ధ్యేయంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్పీ ప్రతి విభాగం వారీగా పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను సమీక్షించారు. దర్యాప్తులో జరుగుతున్న జాప్యంపై అధికారులను ప్రశ్నించారు. బాధితులకు సకాలంలో తక్షణ న్యాయం అందించడం పోలీసు వ్యవస్థ ప్రథమ కర్తవ్యమని, ప్రతి కేసును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు. దొంగతనాల నియంత్రణపై సమీక్ష నిర్వహించి, ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని మరియు పాత కేసుల ఛేదనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారు ఆదేశించారు. నేరస్తులను పట్టుకోవడంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ మరియు ఆధునిక ఫోరెన్సిక్ పద్ధతులను ఉపయోగించి తక్షణమే నేరస్తుల జాడను కనుగొనాలని ఆదేశించారు. జిల్లాలో నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, పనిచేయని పాత కెమెరాల మరమ్మతులు మరియు ప్రతి కెమెరాను జియో-ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. తద్వారా నేరస్థలాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడం సులభతరమవుతుందని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసుల ఛేదనను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా పరిగణించాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా మహిళలు మరియు చిన్నపిల్లలకు సంబంధించిన కేసుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించకూడదని, వాటిని సవాలుగా తీసుకుని ఛేదించాలని, వాటిపై ప్రత్యేక నిఘా ఉం టుందని సూచించారు. క్షేత్రస్థాయిలో బీట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడం ద్వారా గ్రామాల్లో సమాచార వ్యవస్థను మెరుగుపరచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాత్రి పహారా, అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనల అమలులో ఎటువంటి రాజీ పడకూడదని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్‌ఫోర్స్‌మెంట్ పనులను పెంచాలని, కేసులలో అరెస్టులను పెండింగ్‌లో ఉంచకూడదని ఆదేశించారు. అరెస్ట్ పెండింగ్‌లో ఉన్న కేసులను సమీక్షించి తక్షణమే చర్యలు తీసుకుని అరెస్టులు చేయాలని, పెండింగ్ చీదీఔంపై దృష్టి సారించి వాటిని అమలు చేయాలని, కేసుల పరిష్కారాన్ని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఃజ=దీ డీఎస్పీ జానయ్య, ఃుజ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ముంగిట పాలకవర్గం.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్ల పర్యటన**

**- వార్డు అభివృద్ధికి కమిషనర్ సానుకూలత..**

**- కిషోర్ రెడ్డి కృషితో మారుతున్న ముఖచిత్రం!**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



పటాన్‌చెరు, మే 6 : మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో అభివృద్ధి పనులకు కొత్త ఊపిరి పోస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యమని 12వ వార్డు కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఇస్నాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్ ఇతర కౌన్సిలర్లతో కలిసి ఆయన తన వార్డులో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రతి గల్లీలో పర్యటిస్తూ స్థానిక ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల చిట్టా విప్పిన కాలనీ వాసులు వార్డు పర్యటనలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కాలనీల్లోకి రాగానే స్థానికులు తరలివచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, వర్షాకాలం వస్తే ఇబ్బందులు తప్పడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతర్గత రహదారులు, వీధి దీపాల నిర్వహణపై ఫిర్యాదులు తెలియచేసారు. త్వరలోనే మౌలిక వసతుల కల్పనకు వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. అలాగే చైర్‌పర్సన్ కమిషనర్ సహకారంతో వార్డులోని పెండింగ్ పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం అని, మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించబోమంటూ ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే మా లక్ష్యం." అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

క్షేత్రస్థాయిలోనే పరిష్కారం

మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించేందుకే ఈ పర్యటన చేపట్టామని, నివేదికల ఆధారంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులు స్వయంగా తమ దగ్గరకు వచ్చి సమస్యలు వినడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, వార్డు నాయకులు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్లతో రాస్తారోకో

**- బీజేపీకి ఓట్లు - ప్రజలకు నోట్ల భారం - కమర్షియల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించకపోతే పోరాటం తప్పదు**


**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




మహబూబాబాద్ టౌన్, మే 06 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కమర్షియల్ గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని కోరుతూ కమర్షియల్ గ్యాస్ సిలిండర్ లతో జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీనివాస థియేటర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూకమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 993 రూపాయలు పెంచి భారం వేయడమే గాక ఒక్క 2026 సంవత్సరంలోనే 84% వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి ప్రత్యక్షంగా ప్రజలు, విద్యార్థుల పై ఆహార వినియోగ అధిక ధరల భారం మోపుతున్న బిజెపి నరేంద్ర మోడీ చర్యలను ఖండించాలన్నారు.ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ఓట్లు వేసుకున్న బిజెపి ఇష్టనుసరం కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచిందన్నారు,ఇటీవల కాలంలో పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత బిజెపి సృష్టిస్తుందన్నారు.నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు సిపిఐ పోరాటం చేస్తుందని అన్నారు. ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం వల్ల చిన్నచిన్న హోటల్స్ ముఖ్యంగా టిఫిన్ సెంటర్లు చాయి సెంటర్లు అన్ని వర్గాల చిరు వ్యాపారస్తులపై భారం పడుతుందన్నారు,దేశవ్యాప్తంగా ఐదు రాష్ట్రాల్లో ఓట్లు దండుకున్న బిజెపి ఇప్పుడు ప్రజలపై నోట్ల భారం వేస్తుందిని నరేంద్ర మోడీ పై దేశ ప్రజలు ఉద్యమించాల న్నారు. కమర్షి యల్ గ్యాస్ ధరలు పెంచి డొమెస్టిక్ గ్యాస్ ధర పెంచడానికి భాగంగానే కుట్ర ఉంద న్నారు వెంటనే కమర్షియల్ గ్యాస్ ధర తగ్గించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్,చింతకుంట్ల వెంకన్న,మామిండ్ల సాంబలక్ష్మి,వెలుగు శ్రావణ్,కేదాసు రమేష్,వంకాయలపాటి చిరంజీవి,పురం భాగ్యలక్ష్మి ఎర్రోజు పద్మ,మంద శంకర్,నీలం వెంకటేశ్వర్లు,తండా శ్రీనాథ్,చిర్రా లక్ష్మీనరసమ్మ,ఐలయ్య,మంద శ్రీను,రాజు,రమేష్,రాజు,వెంకటమ్మ,వీరమ్మ,శ్రీకాంత్ బీదర్ బండి వెంకటరాం,

# కొడంగల్ 'ఇందిరమ్మ డైరీ' ఉత్త ముచ్చటేనా?



**- మైనారిటీల నోట్లో మట్టి కొట్టిన రేవంత్ రెడ్డి !**

**- తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వికారాబాద్, మే 6 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత గడ్డపై మైనారిటీలకు ఇచ్చిన హామీలు గాలికి ఎగిరిపోయాయని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహాబ్ నిప్పులు చెరిగారు. కొడంగల్‌లో ఆర్భాటంగా ప్రకటించిన 'ఇందిరమ్మ డైరీ' పైలట్ ప్రాజెక్టు జాడ లేకుండా పోవడం ప్రభుత్వం అనుసరిస్తున్న మైనారిటీ వ్యతిరేక విధానాలకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు. సొంత ఇలాకాలోనే మోసం చేసిన రేవంత్ రెడ్డి ఇక రాష్ట్రం పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పైలట్ ప్రాజెక్టు పేరుతో మైనారిటీ యువతకు బతుకుదెరువు చూపుతామని చెప్పిన 'ఇందిరమ్మ డైరీ' ప్రాజెక్టు ఇప్పుడు ఎక్కడుందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. సొంత నియోజకవర్గంలోనే ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలేని సీఎం, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనారిటీలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు మైనారిటీ డిక్లరేషన్ అంటూ ఊదరగొట్టిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక వారిని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. మైనారిటీల పట్ల ప్రభుత్వం చూపిస్తున్నది అంతా కృత్రిమ ప్రేమేనని వాహాబ్ విమర్శించారు. "ముఖ్యమంత్రి మీ ఫోటోల కోసం చేసే ప్రకటనలు ఆపి, క్షేత్రస్థాయిలో కొడంగల్ డైరీ ప్రాజెక్టును తక్షణమే ప్రారంభించండి. మైనారిటీ యువత ఉపాధిపై ఆటలాడొద్దు," అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరి ఇలాగే కొనసాగితే, కొడంగల్ కేంద్రంగానే ఉ ద్యమాన్ని ఉధృతం చేస్తామని అబ్దుల్ వాహాబ్ హెచ్చరించారు. ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగడుతూ, మైనారిటీల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# అక్రమ రవాణాపై పోలీసుల కఠిన నిఘా

**- ఎస్పీ నరసింహ**

**- జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టుల్లో విస్తృత తనిఖీలు**

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సూర్యాపేట, మే 6 : శువులు, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా నివారణకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. మోతే పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిళ్లగూడెం టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్‌పోస్ట్‌ను మంగళవారం ఎస్పీ సందర్శించి తనిఖీలను పరిశీలించారు. చెక్‌పోస్ట్ రికార్డులను తనిఖీ చేసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ఏడు అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం, ఇసుక, పశువుల అక్రమ రవాణాపై 24 గంటల పాటు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## పండుగ వాతావరణం కనిపించేలా కొడంగల్ పట్టణాన్ని ముస్తాబు చేయాలి

### - ఐ అండ్ పిఆర్ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వికారాబాద్, మే 06 : పండుగ వాతావరణం కనిపించేలా కొడంగల్ పట్టణాన్ని ముస్తాబు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద రెడ్డి అధికారులను సూచించారు. ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనలో భాగంగా వివిధ ఏర్పాట్లపై సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి కడ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేదిక, సభ, పార్కింగ్ ప్రాంగణం పరిధిలో ఎల్ఇడి స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సౌండ్ సిస్టమ్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. లైవ్ కవరేజ్ చేసే క్రమంలో డ్రోన్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను సూచించారు. కమిషనర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాల కులు జగన్, అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ఐఇ రాములు, డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు ఉన్నారు.



## ఏడుపాయల వనదుర్గామాత ను దర్శించుకున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మే 06 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాతను బుధవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ చైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన, వచన్ కుమార్,బండి అపర్ణ, ప్రేమ లత అగర్వాల్, దేవస్థాన సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ లో ఇంటర్ ప్రవేశలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మహబూబాబాద్ టౌన్, మే 06 : జిల్లాలో ఉన్న ఐదు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో 11వ తరగతి ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వ యకర్త రత్నకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 6వ తేదీ నుండి 15 తేదీ వరకు మహబూ బాబాద్ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నోడల్ కేంద్రమైనటు వంటి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సిరోలు లో లేదా సమీపంలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో దరఖా స్తుల కొరకు సంప్రదించలన్నారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల కొరకు సీరోలు, కురవి, గూడూరు,బయ్యారం ,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సంప్రదించాలని, ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, జియోగ్రఫీ గ్రూపుల కోసం కొత్తగూడ స్కూల్‌లో సంప్ర దించాలన్నారు. విద్యార్థుల మార్కులు ప్రతిభా ఆధారంగా సీబీఎస్ఈ లో చదివిన పదవ తరగతి విద్యార్థులకు మొదటి ప్రాధాన్యత ఉం టుందని, స్టేట్ బోర్డులో చదివిన విద్యార్థులకు రెండవ ప్రాధాన్యత ఉంటుందన్నారు.



## చెరువులను పరిశీలించిన జాటోతు హుస్సేన్ నాయక్


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మహబూబాబాద్ టౌన్, మే 06 : జిల్లాలోని గూడూరు మండలంలోని భీమునిపాదం చెరువు,చెందన్ చెరువు,గూడూరు పాకాల వాగు గండి చెరువుల నుండి ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టాల్సిన అభివృద్ధి పై బుధవారం నాడు జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ సంబంధిత అధికారులతో, స్థానిక ప్రజలతో కలిసి చెరువులను పరిశీలించారు.

## కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

### - బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు
### - బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



మెదక్, మే 06 : శ్రీరాముడు అంటే పైసలు రాలుతాయ అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల్ని బీజేపీ పార్టీ పూర్తిగా ఖండిస్తుందని బీజేపీ కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కేసీఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో హిందూ గాళ్ళు, బొందు గాళ్ళు అని మాట్లాడితే ప్రస్తుతం ఆయన ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యాడని ఆరోపిం చారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న కొండా సురేఖ హిందువులపై చేసిన వ్యాఖ్యల పట్ల ఆయన తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. వెంటనే ఆమెను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు.

# ఎవరో రాసిన పాటను ఏఐటియుసికి ఆపాదించొద్దు

### - దళితులను అగ్రభాగాన నిలిపిందే ఎర్రజెండా
### - ఏఐటియుసిపై అసత్య ప్రచారాలు మానకుంటే సహించేది లేదు
### - సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



గోదావరిఖని టౌన్, మే 06 : ఎర్రజెండా ఏఐటీయుసిపై అబద్ధపు ప్రచారాలు ఇకనైనా మానుకోకుంటె సహించేది లేదని, ఏఐటియుసిపై గుమ్మడి కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ, ఏఐటియుసిలు దళితులకు సముచిత స్థానం కల్పించకుండా అవమానపరుస్తున్నాయని కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై.గట్టయ్యను, మద్దెల దినేష్ ను బయటకు వెళ్ళగొట్టారని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఎవరో రాసిన పాటను ఏఐటియుసికి ఆపాదించి అబద్ధపు ప్రచారాలు చేయడం సరైంది కాదని, ఆ పాటపై పోలీసులు తగు విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దళితులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సిపిఐ, ఏఐటియుసిలదేనని ఆయన అన్నారు. ఇంకా ఈసమావేశంలోసిపిఐప్రజా సంఘాల నాయకులు తాళ్లపెల్లి మల్లయ్య, ఎం.ఎ.గౌస్, తొడుపునూరి రమేశ్ కుమార్, ఉప్పులేటి తిరుపతి, గౌతికల నరేశ్, నందినరేశ్, రేణుకుంట్ల ప్రీతం, ఆసాల నవీన్, పడాల కనకరాజు, రాజయ్య, పుల్లూరి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## "జనం వద్దకే పాలకవర్గం వాడ వాడన తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్

### - 12వ వార్డు అభివృద్ధికి త్రిముఖ వ్యూహం
### - అధికారులతో కలిసి రంగంలోకి దిగిన చైర్‌పర్సన్ సుమలత శ్రీకాంత్ యాదవ్
### - మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిలర్ల క్షేత్రస్థాయి పర్యటన





(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పటాన్‌చేరు, మే 6 : ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి దిశగా పాలకవర్గం వేగంగా అడుగులు వేస్తోంది. ప్రజల సమస్యల పరిష్కారాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుమలత శ్రీకాంత్ యాదవ్ నేతృత్వంలో 12వ వార్డులో నిర్వహించిన విస్తృత పర్యటన స్థానికుల్లో విశ్వాసాన్ని పెంచింది. క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ చైర్‌పర్సన్ ప్రతి వీధి, ప్రతి గల్లీకి పర్యటించడం విశేషంగా నిలిచింది. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్ మచ్చ కిషోర్ రెడ్డి కో-అప్షన్ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని కాలనీల్లో విస్తృతంగా పరిశీలనలు చేపట్టారు. డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, అంతర్గత రహదారుల దుస్థితి, వీధిదీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. ఇప్పటికే కొంతమేర సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్ కిషోర్ రెడ్డి చర్యలు తీసుకొని డ్రైనేజీ, వీధిదీపాల నిర్వహణలో మెరుగుదల తీసుకువచ్చినట్లు అధికారులు గుర్తించారు. అయితే ఇంకా మిగిలిన సమస్యలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని పాలకవర్గం నిర్ణయించింది. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుమలత శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా శాశ్వత పరిష్కారాలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. అలాగే వార్డు అభివృద్ధిలో ఎలాంటి రాజీ ఉండదని, పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి 12వ వార్డునుతో పాటు ప్రతి వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దుతా మని హామీ ఇచ్చారు. అంతేకాకుండా కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ ప్రతి సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కారం చూపిస్తామని ఈ సందర్భంగా తెలియచేసారు. మున్సిపల్ కమిషనర్ కూడా సానుకూలంగా స్పందిస్తూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి, వాటి ఆధారంగా నివేదికలు తయారు చేసి అవసరమైన నిధులు కేటాయించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కో-అప్షన్ సభ్యులు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ పాండు


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



సంగారెడ్డి, మే 06 : జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ పాండు ఆదేశించారు. బుధవారం పుల్కల్ మండలంలోని పుల్కల్, గొంగళూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి, కొనుగోలు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం విధానం, రికార్డు నిర్వహణ, తేమ శాతం తదితర అంశాలను వివరంగా తనిఖీ చేశారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ధాన్యాన్ని అమ్ముకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, రైతులకు తగిన మద్దతు ధర ప్రకారం చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి జాప్యం జరగకుండా ట్రాన్స్పోర్ట్ వాహనాలను పెంచాలని సూచించారు. కేంద్రాల్లో తాగునీరు, నీడ, కూర్చునే సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని, రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతంగా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడిన అడిషనల్ కలెక్టర్, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# వృద్ధుల పోషణ విస్మరిస్తే జైలుకే..!

### మెట్‌పల్లి ఆర్డీవో నర్సింహారావు




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మే 06 : వృద్ధ తల్లిదండ్రులను విస్మరించే పిల్లలు శిక్షార్హులేనని, వారికి జైలు శిక్ష విధించే వీలు చట్టంలో ఉందని మెట్పల్లి ఆర్డీవో జి.నర్సింహా రావు అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో నర్సింహారావును జిల్లా, డివిజన్ ప్రతి నిధులు మర్యాద పూర్వకముగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. జిల్లా శాఖ ముద్రించిన వృద్ధుల సంరక్షణ పుస్తకాలను ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ..వృద్ధ తల్లిదండ్రులను పోషించకుండా వేధింపులకు, నిరాధరణకు గురిచేస్తే 6మాసాల జైలు శిక్షతో పాటు, తల్లి దండ్రుల నుంచి తీసుకున్న ఆస్తులను తిరిగి ఆ తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడి చేయించడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో రెవిన్యూ ఉద్యోగుల గౌరవ అధ్యక్షులుగా, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులుగా ఉద్యోగులకు, పెన్షనర్లకు, వయోధికులకు సేవలందిస్తున్న జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను వారి ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రిటైర్డ్ తహసీల్దార్ పి.హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, ఎం.డి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో ట్రాన్స్‌పోర్ట్ యూనిట్ కార్యాలయం ప్రారంభం

### - ప్రజలకు ఇకపై కోదాడలోనే అన్ని ఆర్టీఓ సేవలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




సూర్యాపేట మే 06: సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గుడిబండలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ డాక్టర్ వాణి హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలన్నీ సొంత భవనాల్లో పనిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఓ కార్యాలయాలకు స్థలాల ఎంపికతో పాటు భవనాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా కోదాడ యూనిట్‌కు సంబంధించిన ఆర్టీఓ కార్యాలయాన్ని గుడిబండలో ప్రారంభించినట్లు తెలిపారు. ఇకపై కోదాడ పరిధిలోని అన్ని ఆర్టీఓ సేవలు ఇక్కడి నుంచే అందుబాటులో ఉంటాయని చెప్పారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన సేవలను సులభంగా పొందాలని సూచించారు.



## జిడికె-2 గని కార్మికులను కలిసిన టిజెకెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), మే 6 : తెలంగాణ బొగ్గుగని కార్మిక సమాఖ్య (టీజీకెఎస్) మే 4న ఆవిర్భావం అయిన సందర్భంగా నాయకులు పెంచాల తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ వ్యవస్థాపక కన్వీనర్ కేంగర్ల మల్లయ్య జీడీకే.2 ఇంక్లైన్ కార్మికులను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంస్థ స్థితిగతులు ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో మళ్ళీ బిఐఎఫ్ఆర్ పరిధిలోకి పోయే ప్రమాదం పొంచిఉందన్నారు. దాంతో కార్మికుల సంక్షేమం కుంటుపడుతుందన్నారు.. సంస్థ మరో వందేళ్లు బ్రతకాలంటే కార్మికులందరు పార్టీలకు అతీతంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బాయిబాటకు వెళ్లిన మల్లయ్య కి కార్మికులు యూనియన్లకు అతీతంగా ఎదురుగా వచ్చి సాదరంగా ఆహ్వానం పలికారు. గతంలో సాధించిన హక్కులు తప్ప నేటికి ఒక్క కొత్త హక్కు రాలేదని కార్మికులు అన్నారు. ఇంటికి ఏసీ సౌకర్యం తోటి కార్మికుల కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని కార్మికులు గుర్తు చేసారు. పార్టీలకు అతీతంగా కెంగర్ల మల్లయ్య తో కలిసి పనిచేస్తామని కార్మికులు అన్నారు.

## ఖని యూనియన్ బ్యాంకులో ఉచిత వైద్య శిబిరం



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

కోల్ సిటి (గోదావరిఖని), మే 6 : కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధ వారం గోదావరిఖని పట్టణం విద్యా నగర్ బ్రాంచ్ యూనియన్ బ్యాంకులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది ఉద్యోగులు, సిబ్బంది, కష్టమర్లకు ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటిస్తూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని సూచించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ కిరణ్ మాట్లాడుతూ...యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది, కస్టమర్లు, వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం. నిరంజన్, ఉద్యోగులు, సిబ్బంది, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు



## ఏడుపాయలలో చలి వేంద్రం ఏర్పాటు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మే 06 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో భక్తుల దాహార్తిని దృష్టిలో ఉంచుకుని బుధవారం రోజు చలి వేంద్రం ఏర్పాటు చేశారు. అమ్మవారి ప్రధాన ఆలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సూర్య భగవానుడి ప్రతాపానికి అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు చల్లని త్రాగు నీరు ఎంతో ఉపయోగ పడుతుందని భక్తులు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఆలయ సిబ్బంది ప్రతాప్ రెడ్డి, పల్లె సాయిబాబా, బ్రాహ్మచారి, బలరాం, తదితరులు పాల్గొన్నారు.



## జడ్చర్ల 16వ వార్డులో 50 లక్షలతో వేస్తున్న సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

### - అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి,మే,6:జడ్చర్ల మున్సిపాలిటీలోని16వ వార్డులో నూతనంగా 50 లక్షల నిధులతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్ నిర్మాణానికి నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## భీమారం ప్యాక్స్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



జగిత్యాల, మే 06 : హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం భీమారం ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) పర్సన్ ఇంచార్జిగా చైర్మన్ పింజరి దేవదాసు, పాలకవర్గ సభ్యులు కొప్పెర జలంధర్ రెడ్డి, శ్రీమతి లలిత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భీమారం ప్యాక్స్ సెక్రటరీ పెద్దిరెడ్డి జయలక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ ఉదయ, సేల్స్ మెన్ రంజిత్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర భారాలు తగ్గించాలి - సిపిఐ ధర్నా

## గ్యాస్ ధరలు తగ్గించకపోతే పోరాటాలు ఉధృతం: కూనంనేని



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మే 6:కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా సామాన్య ప్రజలపై నిత్యావసరాల భారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఖాళీ గ్యాస్ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు కష్టాల్లో కూరుకుపోయిందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నియంత్రణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ శక్తుల దోపిడీని అరికట్టకుండా వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు అవసరమైన సరుకులు సమయానికి అందేలా చూడాలని కోరారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. దేశంలో ఇంధన కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్‌కే ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ పంపిణీ అవకతవకలపై విచారణ

## - రూ.8 లక్షల జరిమానా విధింపు-సమస్య పరిష్కారానికి చర్యలు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, మే 6:మణుగూరు సింగరేణి ప్రాంతంలో హెచ్‌పీ గ్యాస్ పంపిణీలో జరిగిన అవకతవకలపై హిందుస్థాన్ పెట్రోలియం సంస్థ అధికారులు విచారణ చేపట్టి సుమారు రూ.8 లక్షల జరిమానా విధించారు. ఈ విషయాన్ని ఏరియా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబీజీకేఎస్) ఉపాధ్యక్షుడు నాగెల్లి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. సింగరేణి కార్మికులకు సరఫరా చేయాల్సిన గ్యాస్ సిలిండర్లు లెక్కలు లేకుండా పక్కదారి పట్టడంతో సరఫరా నిలిచిపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంఘం ఫిర్యాదు చేసింది. దీనిపై స్పందించిన హిందుస్థాన్ పెట్రోలియం తెలంగాణ రాష్ట్ర సేల్స్ అధికారి పవన్ బుధవారం మణుగూరు సింగరేణి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగెల్లి వెంకటేశ్వర్లు అధికారిని కలిసి సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. గ్యాస్ సరఫరాను సక్రమంగా పునరుద్ధరించాలని, గతంలో ఉన్నట్లుగా 21 రోజులకు గ్యాస్ బుకింగ్ అవకాశం కల్పించాలని, ప్రస్తుతం 45 రోజుల విధానం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే గ్యాస్ గోదాముల వద్దే సిలిండర్లు అందించే విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసిన సుమారు 65 మంది కార్మికులకు గ్యాస్ అందేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సరఫరా చేయాలని సూచించారు. దీనిపై అధికారి సానుకూలంగా స్పందించి, గురువారం నుంచి ప్రత్యామ్నాయంగా అభిరామ్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా సరఫరా ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. విచారణలో సుమారు 620 గ్యాస్ సిలిండర్లు లెక్కలు లేకుండా మళ్లించినట్లు బయటపడగా, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సింగరేణి కాలరీస్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్‌పై రూ.8 లక్షల జరిమానా విధించినట్లు వెల్లడించారు. జరిమానా చెల్లింపు అనంతరం గ్యాస్ సరఫరా పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడుతుందని అధికారులు పేర్కొన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న అధికారిని నాగెల్లి వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబార్ రాజశేఖర్, బ్రాంచి నాయకులు జంగం రాజ్‌కుమార్, బొద్దుల ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్, ఇంధన ధరలు తగ్గించాలి - ముత్యాల విశ్వనాథం

## ప్రజా పంపిణీ వ్యవస్థ బలోపేతం చేయాలి - సిపిఐ ధర్నా




(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మే 6:ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు పెరిగిన వంట గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల, పట్టణ సమితుల ఆధ్వర్యంలో చంద్ర రాజేశ్వరరావు భవన్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్యులపై ఆర్థిక భారం రోజురోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంధన ధరలను నియంత్రించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని, దాని ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల జీవనం భారంగా మారిందని విమర్శించారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం వల్ల పేదలపై తీవ్ర ప్రభావం పడుతోందని, వెంటనే దాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. అలాగే వరి, మొక్కజొన్న పంటలను ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే కొనుగోలు చేసి, సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు, కార్పొరేటర్ వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీసంశెట్టి పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, శనగారపు శ్రీనివాసరావు, మన్నెం వెంకన్న, జకరయ్య, గొర్ల నరేష్, సర్పంచ్‌లు వజ్జా కృష్ణవేణి, తేజవత్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె నోటీసు ఇచ్చిన వీఓఏల జేఏసీ

## - 18 నుంచి నిరవధిక సమ్మెకు హెచ్చరిక



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మే 6:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు తెలంగాణ వీఓఏల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. వీఓఏల సమస్యల పరిష్కారం కోసం ఈ చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 18వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. వీఓఏల ప్రధాన డిమాండ్లు ఇలా ఉన్నాయి: కనీస వేతనంగా రూ.20,000 చెల్లించాలి, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలి, అర్హులైన వారికి సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలి, రూ.20 లక్షల వరకు సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలి, ట్యాబ్ సౌకర్యం అందించాలి, జీఓ 58ను సవరించాలి. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షుడు ఇర్ప పవన్, ప్రధాన కార్యదర్శి జున్ను సత్యనారాయణ, కోశాధికారి కె. నిర్మలతో పాటు కమిటీ సభ్యులు గద్దల వెంకటేశ్వర్లు, నునవత్ రమేష్, అనురాధ, నరేష్, అమీనా, బుచ్చమ్మ, ప్రసాద్, శివపార్వతి, నాగమణి, సుశీల పాల్గొన్నారు.

# మే 10న హైదరాబాద్‌లోజనాగ్రహ సభను విజయవంతం చేయాలి

## ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పిలుపు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మే 6: మే 10న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న జనాగ్రహ సభను విజయవంతం చేయాలని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జనాగ్రహ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నందున తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా హైదరాబాద్‌కు విచ్చేస్తున్న మోదీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో లేకపోయినా సుమారు రూ.7 వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి ఆయన రానున్నారని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శిస్తూ, దేశ మహిళలు వారికి తగిన సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణ రైల్వేలకు రూ.95 వేల కోట్లు, జాతీయ రహదారులకు భారీ నిధులు కేటాయించినప్పటికీ కేంద్రం నిధులు ఇవ్వడం లేదని రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా ఇదే విధంగా కేంద్రంపై ఆరోపణలు చేసి ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నెంపల్లి పాపన్న, జన్నే మొగిలి, రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి, కౌన్సిలర్ ఎరుకల రేణుక గణపతి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్, పెండ్యాల రాజు, తాడికొండ రవికిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి, వెశాల సత్యవతి, ఎస్సీ మోర్చా నాయకుడు దుప్పటి భద్రయ్య, అర్బన్ అధ్యక్షుడు గీస సంపత్, మీడియా ఇంచార్జ్ ఊరటి మునేందర్, కార్యాలయ కార్యదర్శి వట్టెం తిరుపతి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, రూరల్ అధ్యక్షుడు పులి గుజ్జుల రాజు, మండల అధ్యక్షుడు రామకృష్ణ, సీనియర్ నాయకులు శ్రీనివాస్, కొమరన్న, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల జూనియర్ కాలేజీల్లో స్పాట్ కౌన్సిలింగ్: ఐటిడిఏ పీఓ రాహుల్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మే 6:ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల జూనియర్ కాలేజీల్లో 2026--27 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 16న బాలురకు, మే 18న బాలికలకు ఉదయం 9 గంటల నుంచి భద్రాచలం గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని చెప్పారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మే 6:రైతులకు ఇబ్బంది లేకుండా ఆకాలవర్షానికి తడిసిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహాదేవపూర్ మండలంలోని మహదేవపూర్, సూరారం గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం పరిస్థితిని స్వయంగా పరిశీలించి, రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు ఆందోళన చెందొద్దని, తడిసిన ధాన్యాన్ని తక్షణమే కాటారంలోని అన్నపూర్ణ పారబాయిల్ రైస్ మిల్ తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు రవాణా, దిగుమతి ప్రక్రియలో ఎలాంటి జాప్యం కాకుండా పర్యవేక్షణకు మిల్లుల వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ లేకుండా కేటాయించిన రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేయాలని డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం రవాణాకు లారీలు అందుబాటులో ఉంచాలని, ఇబ్బంది లేకుండా చూడాలని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డీఎం రాములు, ఎంపిడిఓ రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెండు గోడల మధ్య చిక్కుకున్న తాచుపాము రక్షణ


## సురక్షితంగా పట్టుకొని అడవిలో విడిచిన ప్రాణధార ట్రస్ట్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మే 6:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కారుకొండ రామవరం పంచాయతీ పరిధిలోని ఓ గ్రామంలో ఇంట్లోకి చొరబడిన తాచుపామును ప్రాణధార ట్రస్ట్ సభ్యులు సురక్షితంగా పట్టుకొని అడవిలో విడిచారు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఇంట్లో పాము కనిపించిందని సమాచారం అందడంతో ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ బాబు, సభ్యులు ఎన్. శ్రీకాంత్ (చోటు), బబ్లూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడికి చేరుకునే సరికి పాము ఇంటి రెండు గోడల మధ్య ఇరుకుగా చిక్కుకుని కనిపించకుండా దాక్కున్నట్లు గుర్తించారు. సుమారు నాలుగు గంటల పాటు పామును బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ అది బయటకు రాకపోవడంతో చివరకు గోడను పగలగొట్టి బుసలు కొడుతున్న 'స్పెక్టికల్ కోబ్రా' (నాజా నాజా)ను సురక్షితంగా పట్టుకున్నారు. దీంతో ఇంటి సభ్యులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి, రాత్రి భద్రంగా ఉంచిన పామును అటవీ శాఖ అధికారుల సూచన మేరకు బుధవారం సమీప అటవీ ప్రాంతంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాణధార ట్రస్ట్ ఫౌండర్ మెంబర్ జీ. రాజసమయ్య (భద్రాచలం మైనార్టీ వెల్ఫేర్ స్కూల్ ఒ కాలేజ్ ప్రిన్సిపల్) కూడా పాల్గొన్నారు.

# అట్లూరి వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి, మువ్వ



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మే 6:ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి సత్యనారాయణ రెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమారుడు అట్లూరి ప్రసన్న రెడ్డి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వ విజయ్ బాబు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం: కొత్వాల శ్రీనివాసరావు

## జగన్నాధపురం రైతు వేదికలో అవగాహన సదస్సు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

పాల్వంచ, మే 6:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పరిపాలన కొనసాగిస్తున్నదని పాల్వంచ సహకార సంఘం అధ్యక్షుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల సందర్భంగా పాల్వంచ మండలం జగన్నాధపురం రైతు వేదికలో బుధవారం రైతు సంక్షేమ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కొత్వాల మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రైతులకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు. రైతు రుణమాఫీ, ఎకరానికి రెండు దఫాలుగా రూ.12 వేల రైతు భరోసా, రైతు భీమా, పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు వేదికల ద్వారా శాస్త్రవేత్తల మార్గదర్శకంతో పంటలపై శిక్షణ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకారాధికారి ఏ. శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూరావు, హార్టికల్చర్ అధికారి జె. కిషోర్, లేబర్ ఆఫీసర్ బీఎన్ రాజు, డీసీసీబీ మేనేజర్ ఏ. స్వప్న, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాజా ప్రసాద్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. జయశ్రీ, మండల వ్యవసాయ అధికారి శంభో శంకర్, సొసైటీ సీఈఓ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో రైతులకు అవగాహన కార్యక్రమం

## కిసాన్ క్రెడిట్ కార్డుతో ఆర్థిక సహాయం పొందండి: అధికారులు



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మణుగూరు, మే 6:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా మణుగూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు కుర్రి నాగేశ్వరావు అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమక్షంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు పంటల సాగుకు అవసరమైన ఆర్థిక సాయంపై వివరించారు. రైతులు తమ భూమి విస్తీర్ణం, పంటల ఆధారంగా కిసాన్ క్రెడిట్ కార్డు (కేసీసీ) ద్వారా రుణాలు పొందాలని అధికారులు సూచించారు. తక్కువ వడ్డీతో సకాలంలో లభించే ఈ రుణాలు పంటల ఉత్పత్తి పెంపుకు దోహదపడతాయని తెలిపారు. అలాగే ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్‌పీఓలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్) ద్వారా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సంస్థల ద్వారా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు, మార్కెటింగ్ సదుపాయాలు తదితర సేవలు రైతులకు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ వ్యవసాయ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని అధికారులు, బ్యాంకర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి, మానిటరింగ్ ఆఫీసర్ దొడ్డ వెంకటేశ్వర్లు, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, డీసీసీబీ మేనేజర్ పిల్లి బాలరాజు, సూపర్వైజర్ చంద్రమౌళి, పీఏసీఎస్ సీఈఓ కొంపెల్లి సునీల్, ఏఈఓ లక్ష్మణరావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నీలాద్రిక్షేత్రంలో వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాలు

## - పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మే 6:ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలంలోని నీలాద్రిక్షేత్రంలో వెలసిన శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి ఆలయంలో ధ్వజస్తంభ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఐదు రోజుల పాటు జరిగే ఈ పుణ్య కార్యక్రమాల్లో భాగంగా, రెండవ రోజైన బుధవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి స్వామివారిని దర్శించుకుని, వేద పండితుల ఆశీర్వచనం చేసారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను, ప్రతిష్టాపన ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నీలాద్రి ఆలయ చైర్మన్ చిన్న నరసింహారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ ) రజనీ కుమారి , కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, నీలాద్రి ఆలయ డైరెక్టర్లు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాధ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

# నిత్యావసర భారాలు తగ్గించాలి - సిపిఐ ధర్నా

## గ్యాస్ ధరలు తగ్గించకపోతే పోరాటాలు ఉధృతం: కూనంనేని



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మే 6:కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా సామాన్య ప్రజలపై నిత్యావసరాల భారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఖాళీ గ్యాస్ సిలిండర్లు, ప్లకార్డులతో వినూత్నంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ, ఆకాశాన్నంటుతున్న గ్యాస్ ధరలతో సామాన్యుడి వంటిల్లు కష్టాల్లో కూరుకుపోయిందని అన్నారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని, లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నిత్యావసరాల ధరల నియంత్రణకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్పొరేట్ శక్తుల దోపిడీని అరికట్టకుండా వారికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి పేదలకు అవసరమైన సరుకులు సమయానికి అందేలా చూడాలని కోరారు. ప్రజల ప్రాథమిక అవసరాలను హక్కుగా గుర్తించి అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. దేశంలో ఇంధన కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించిన ఆయన, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటాలను గ్రామ స్థాయికి విస్తరించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, ఎస్‌కే ఫహీమ్, దీటి లక్ష్మీపతి, కె రత్నకుమారి, మునిగడప పద్మ, కార్పొరేటర్లు, కొత్తగూడెం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో ఘనంగా వెంకటేశ్వర స్వామివారి మహా కుంభాభిషేకం

## - ఆనందగిరిలో వైభవంగా అయ్యప్ప స్వామి ప్రతిష్ఠా మహోత్సవం

## - పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

భద్రాద్రి-కొత్తగూడెం, మే 6:భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం అన్నపురెడ్డి గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో మహా కుంభాభిషేక మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామివారి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల నడుమ ఆగమ శాస్త్రానుసారంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ మహోత్సవానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయనతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ కూడా పాల్గొన్నారు. కలశాభిషేకం, విశేష పూజలు, అర్చన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. మహోత్సవంలో భాగంగా అగ్ని ప్రతిష్ఠ, పుణ్యాహవాచనం, వాస్తు శాంతి, మహాసంకల్పం, విశేష హోమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పవిత్ర తీర్థ జలాలతో ఆలయ గోపురం, విమానం, ధ్వజస్తంభం, గర్భగుడికి కుంభాభిషేకం చేశారు. స్వామివారికి పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అర్చనలు, అష్టోత్తర శతనామ పూజలు నిర్వహించగా, పుష్పాలంకరణతో ఆలయం శోభాయమానంగా నిలిచింది. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాల పంపిణీ, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. అనంతరం మంత్రి చండ్రుగొండ మండలం మద్దుకూరు గుంపెనలోని ఆనందగిరి గుట్టలపై నిర్మితమైన శ్రీ ధర్మశాస్తా అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిగిన ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ మహోత్సవం ఈనెల 1వ తేదీ నుంచి బుధవారం వరకు వేద మంత్రోచ్చారణల మధ్య ఆగమ శాస్త్రానుసారంగా నిర్వహించబడింది.



అగ్ని ప్రతిష్ఠ, మహాసంకల్పం, యజ్ఞాలు, విశేష హోమాలు, కలశ స్థాపన, ప్రతిష్ఠా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీ సమేతంగా జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ పరిసరాలు "స్వామియే శరణం అయ్యప్ప" నినాదాలతో మార్మోగాయి. మహోత్సవాలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. భక్తులకు తాగునీరు, వైద్య సేవలు, రవాణా, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలు సమర్థవంతంగా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ ట్రస్టు సభ్యులు, గ్రామస్తులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

## - మూడు లారీలు సీజ్ - సరిహద్దు గ్రామాల్లో యదేచ్ఛగా ఇసుక దందా



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మే 6:సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎస్సై కవిత ఆధ్వర్యంలో మూడు లారీలను సీజ్ చేసి, ప్రధాన నిందితులను అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా అందించే ఇసుకను అక్రమంగా దారి మళ్లిస్తూ, ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కడప గ్రామానికి చెందిన పాటిబండ్ల పార్థసారథి చౌదరి తనకు చెందిన మూడు లారీల ద్వారా కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుంచి తెలంగాణలోని ఖమ్మం జిల్లా సరిహద్దు మండలాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. మధ్యవర్తుల ద్వారా ఇసుకను విక్రయిస్తూ రాష్ట్ర మైనింగ్ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే అతనిపై 8 కేసులు నమోదైనా, కార్యకలాపాల్లో మార్పు రాకపోవడంతో పోలీసులు నిఘా పెట్టారు. మార్చి 30, 2026న ఏపీ 16 డీజే 4888 నంబర్ లారీ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో డ్రైవర్ విష్ణువర్ధన్‌ను లారీతో పాటు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. విచారణలో పార్థసారథి చౌదరి, అతని సహచరుడు ఆముదాల మధు ప్రమేయం బయటపడింది. దీంతో వారిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు పార్థసారథి చౌదరిని, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లో ఇటీవల రామోజీ ఫిలిం సిటీ సమీపంలో అరెస్టు చేశారు. అలాగే ఆముదాల మధును కల్లూరు గూడెంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇద్దరినీ సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచారు. అక్రమ ఇసుక రవాణాపై ఇకపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.

## కో-ఆప్షన్ సభ్యుడు సజ్జన్నపు స్వామి



(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మే 6:భూపాలపల్లి మున్సి పాలిటీలో బుధవారంనిర్వహించిన కోఆప్షన్ సభ్యుల నియామకం లో సజ్జన్నపు స్వామి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సజ్జన్నపు స్వామి మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్‌తో పాటు తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి పనిచేస్తానని, తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరం: భాగం నీరజాదేవి

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమం



(ప్రజా లక్ష్యం ప్రతినిధి)

సత్తుపల్లి, మే 6:వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండల కేంద్రంలో బుధవారం 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక విజయవంతం అవుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. రైతులు, మహిళా సంఘాలు, యువత ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ఈ ప్రణాళికలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతోందని, ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని వివరించారు. రైతులకు మార్కెట్ సదుపాయాలు మెరుగుపరచడం, పంటలకు సరైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఆరోగ్యం

## మాంసం తింటే కొత్త రోగం..

### చేతులు ఇలా మారిపోతున్నాయట,ఎలా గుర్తించాలంటే?



రోజు రోజూ మారుతున్న జీవన విధానానికి అనుగుణంగా ప్రతిరోజూ కొత్త కొత్త రోగాలు వస్తున్నాయి. అసలు కొన్ని వ్యాధులు ఎందుకు వస్తున్నాయో కూడా అర్ధంకానీ పరిస్థితుల్లో మనం జీవిస్తున్నాం. మరీ ముఖ్యంగా కరోనా తరువాత ఎలాంటి చిన్న వ్యాధి వచ్చినా ప్రజలందరూ కంగారు పడిపోతున్నారు. అయితే మన శరీరంలో ఉండే కొవ్వు కారణంగా కూడా అనేక సమస్యలు వస్తాయన్న విషయం తెలిసిందే. అయితే, అమెరికాలోని ఫ్లోరిడాలోని టంపా ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి శరీరంలో నుంచి కొవ్వు లీక్ అవుతుందట. ఈ విస్మయకరమైన మార్పులను చూసి, ఆందోళన చెందిన ఆ వ్యక్తి వెంటనే వైద్యులను సంప్రదించాడు. దీంతో వైద్యులు అతనికి దానికి సంబంధించిన ఆందోళనతో వైద్యులను సంప్రదించాడు.

**చేతులు, కాళ్ల ద్వారా కొలెస్ట్రాల్ లీక్ అవడం:** జామా కార్డియాలజీ జర్నల్‌లో ప్రచురితమైన కథనం ప్రకారం అమెరికాకు చెందిన ఒక 40 సంవత్సరాల వ్యక్తి తన శరీరంలో పసుపు రంగు ఛాయలను గమనించాడు. అయితే అతను మొదటగా సాధారణమైనవే అని అనుకున్నాడు. కానీ కొద్దీ రోజుల తరువాత అవి మరింత పెరిగిపోయాయి. దీంతో ఆ వ్యక్తి టంపా జనరల్ హాస్పిటల్‌కు వెళ్లి వైద్యులను సంపాదించారు. దీంతో అతడిలో విచిత్రమైన ఆరోగ్య పరిస్థితిని కనుగొన్నారు. వైద్యులు ఏం చెప్పారు?

ఆయన పూర్తి మెడికల్ రిపోర్టులు పరిశీలించిన తరువాత, వైద్యులు అతనిలో అత్యధిక స్థాయిలో కొవ్వు పదార్థాలు ఉండడం వల్ల ఈ సమస్యలు ఏర్పడ్డాయని చెప్పారు. అతను అనుసరించిన కీటోజెనిక్ డైట్ కారణంగా, శరీరంలో ఎక్కువ కొవ్వు, కొలెస్ట్రాల్ పెరిగాయి. దీంతో అతని శరీరం నుంచి కొవ్వు పదార్థాలు లీక్ అవడం ప్రారంభమవుతుందని చెప్పారు.

కొలెస్ట్రాల్ ప్రభావం అతనికి చర్మంలో పసుపురంగు ఛాయలు కనిపించినప్పటికీ, వైద్యులు ఈ లక్షణాలను "క్సాంథెలాస్మా"గా నిర్ధారించారు. ఇది శరీరంలోని కొవ్వు నిల్వలు.. చర్మం కింద ఉత్పత్తి కావడం వల్ల ఏర్పడుతుంది. ఇది ప్రమాదకరమైనది కాదు, కానీ అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు అథెరోస్క్లెరోసిస్ వంటి సమస్యలకు దారితీస్తాయి. ఈరుగ్మతలో, కొలెస్ట్రాల్ ధమనుల గోడలపై పేరుకుపోవడం వల్ల రక్త ప్రవాహం తగ్గిపోతుంది, ఇది గుండె జబ్బులకు, ఇస్కీమిక్ స్ట్రోక్ లాంటి తీవ్రమైన పరిస్థితులకు కారణం కావచ్చు.

**మాంసాహారం యొక్క ప్రమాదాలు:** హార్వర్డ్ మెడికల్ స్కూల్ ప్రకారం, ఎక్కువ కాలం మాంసాహారం తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడటం, బోలు ఎముకల సమస్యలు, మూత్రపిండాల పనితీరు తగ్గడం వంటి సమస్యలకు కారణం అవుతుంది. మాంసాహారం ఆరోగ్య ప్రయోజనాలను అందించినప్పటికీ, అది ఎక్కువ మోతాదులో, ఎక్కువ కాలం తీసుకోవడం వల్ల ఆరోగ్యపరమైన జబ్బులు కూడా రావచ్చు.

## మన పూర్వికులు వండే మటన్ కూర

**ప్రస్తుతం ఉన్న ఉద్యోగ ఒత్తిడి, కాలుష్యం, ఇతర కారణాల వలన చాలా మంది పాతకాలంలో ఎలా జీవించేవారో అలానే జీవించాలని అనుకుంటున్నారు. అందుకోసం ఫామ్ హౌస్‌లు కట్టుకొని మరీ ఉంటున్నారు. అలాగే ఆర్గానిక్ అంటూ.. పాతకాలం నాటి ఆహారం తినడానికి ఇష్టపడుతున్నారు. అలాంటి వాటిలో ఒకటే మటన్. గతంలో మటన్ కూరను చాలా సాంప్రదాయకమైన పద్ధతిలో చేసుకునేవారు. ఆర్గానిక్ మసాలాలు కలిపి ఈ కూరను తయారు చేసుకునే వారు. ఈ స్టోరీలో మన పూర్వికులు ఏ విధంగా మటన్ కూరను వండుకునేవారో తెలుసుకుందాం.**



పూర్వీకుల మాదిరిగా మటన్ కూర వండుకోవడానికి కావాల్సిన పదార్థాలు : 1 కేజి మటన్ 2 ఉల్లిపాయలు 2 టమోటాలు 1 అల్లం వెల్లుల్లి పేస్ట్ 2 పచ్చిమిర్చి 1, ధనియాల పొడి 1 స్పూను, జీలకర్ర పొడి 1 స్పూను, గరం మసాలా 1/2 స్పూను, పసుపు 1/2 స్పూను కారం రుచికి సరిపడా ఉప్పు 2 స్పూన్లు, నూనె కొత్తిమీర మటన్ కూర తయారీ విధానం ముందుగా మటన్ ను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా చేసుకోవాలి. ఉల్లిపాయలు, టమోటాలను కూడా చిన్నగా కట్ చేసుకోవాలి. ఒక గిన్నెలో మటన్, ఉల్లిపాయలు, టమోటాలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, పసుపు, కారం, ఉప్పు మరియు నూనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఒక గంట పాటు నానబెట్టాలి. ఒక మట్టి పాత్ర తీసుకొని నానబెట్టిన మటన్ మిశ్రమాన్ని వేసి 2 కప్పుల నీరు పోసి ఒక 30 నుంచి 40 నిమిషాల పాటుఉడికించాలి. ఆ తర్వాత మూత తీసి కూరను బాగా కలుపుకోవాలి. చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడి వేడిగా అన్నం లేదా రోటీతో సర్వ్ చేయాలి. అంతే ఎంతో రుచికరమైన మటన్ కూర సిద్ధమైనట్లే.




## ఉల్లిపాయ పులుసు,ఒక్కసారి తింటే సాంబార్‌ని మర్చిపోతారు, ఎలా చేసుకోవాలో తెలుసా?



చాలా మందికి సాంబార్ లేదా పచ్చి పులుసు ఇష్టం ఉంటుంది. అవి లేకుండా ముద్ద కూడా తినని వాళ్ళు చాలా మంది ఉంటారు. మరీ ముఖ్యంగా శాఖాహార ప్రియులకు ఇది ఎంతో ఇష్టమైన వంటకం. అలాంటి పులుసులో ఉల్లిపాయ పులుసు ఒకటి. ఇది చాలా ప్రాచీనమైన వంటకం. అలాగే ఎంతో మందికి ఇష్టమైనది కూడా. ఇది సులభంగా తయారైపోయే ఒక ప్రాచీన వంటకం. దీనిని ఎలా తయారు చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఉల్లిపాయ పులుసు తయారీకి కావాల్సిన పదార్థాలు: చిన్న ఉల్లిపాయలు – 15 చింతపండు – చిన్న నిమ్మపండు సైజు అంత నూనె – 3 టేబుల్ స్పూన్లు ఆవాలు – 1/2 టీస్పూన్ మెంతులు – 1/4 టీస్పూన్ కరివేపాకు – 2 రెబ్బలు ఎండుమిర్చి – 4 పసుపు – 1/4 టీస్పూన్ కారం – 1/2 టీస్పూన్ ధనియాల పొడి – 1 టీస్పూన్ జీలకర్ర పొడి – 1/2 టీస్పూన్ ఉప్పు – రుచికి తగినంత బెల్లం – చిన్న ముక్క

ఉల్లిపాయ పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును నానబెట్టి పులుసు తీసుకోండి. చిన్న ఉల్లిపాయలను పొట్టు తీసి సగానికి కట్ చేసుకోండి. స్టవ్ మీద ఒక గిన్నెలో నూనె వేడి చేసి ఆవాలు, మెంతులు, కరివేపాకు, ఎండుమిర్చి వేసి వేయించండి. ఆ తరువాత అందులో ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించండి. అనంతరం పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి కాసేపు వేయించండి. తరువాత చింతపండు పులుసు, ఉప్పు, బెల్లం వేసి బాగా కలపండి. పులుసు చిక్కబడే వరకు ఉడకనివ్వండి. రుచి చూసుకుని, దించుకొని వేడి వేడి అన్నంలో వడ్డించుకుంటే ఎంతో రుచికరమైన ఉల్లిపాయ పులుసు సిద్ధమైనట్లే.

## ఈ చట్నీ తింటే మీ బాడీలో చెడు కొవ్వు ఉండదు

## గుండె జబ్బులు కూడా రావు



మారిన జీవన శైలి, మారుతున్న తినే ఆహారం, ఇతర అలవాట్ల కారణంగా ఈ మధ్య కాలంలో గుండె జబ్బులతో మరణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతుంది. గుండె సమస్యలు రావడానికి ముఖ్యమైన కారణం చెడు కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుపోవడం. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వలన, అధిక రక్తపోటు, గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్స్ వంటి వ్యాధులు వస్తున్నాయి. ఈ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవడానికి చాలా మంది రకరకాల డైట్స్, వర్క్ ఔట్స్ చేస్తుంటారు. అయితే ఎవరికైతే శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోయుందో వారు ఈ చట్నీలను తినడం వలన అనేక మంచి ప్రయోజనాలను పొందుతారు. అలాగే వారికి ఎటువంటి ఆరోగ్య సమస్య కూడా రాదు. ఆ చట్నీలు ఏంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

పుదీనా పచ్చడి పుదీనా పచ్చడిలో ఫైబర్, క్లోరోఫిల్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు ఉపయోగకరంగా ఉంటాయి. ఈ పచ్చడిని తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవచ్చు. రోజుకు ఒకసారి ఈ పచ్చడిని మీ డైట్‌లో చేర్చుకోవడం మంచిది. ఇవి జీర్ణక్రియను మెరుగుపరిచి, శరీరంలో ఉండే చెడు కొవ్వును కరిగించడానికి సహాయపడతాయి.

మెంతికూర పచ్చడి మెంతి ఆకులతో తయారు చేసిన పచ్చడిలో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. మెంతి పచ్చడిలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. శరీరాన్ని చల్లబరుస్తుంది. దీనితో పాటు మీరు మెంతి ఆకులతో పచ్చడి మాత్రమే కాకుండా పలు వంటలు కూడా చేసుకోవచ్చు. పాలకూర పచ్చడి పాలకూరలో పుష్కలంగా యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉంటాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ధమనుల్లో రక్తగడ్డలు ఏర్పడకుండా చేస్తుంది. పాలకూర ఆకులు, కొత్తిమీర, పుదీనా కలిపి ఈ చట్నీ తయారుచేయవచ్చు. బతువా చట్నీ బతువాలో ఉన్న ఫైబర్, రఫ్టేజ్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రించవచ్చు, అలాగే జీర్ణవ్యవస్థను కూడా సక్రమంగా ఉంచుకోవచ్చు. కరివేపాకు చట్నీ కరివేపాకులో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ ఔషధ గుణాలు చెడు కొలెస్ట్రాల్ నియంత్రణలో సహాయపడతాయి. ఈ చట్నీ కూరగాయల్లో చేర్చుకొని తయారుచేసి తినవచ్చు. అలాగే నేరుగా కరివేపాకుతో పచ్చడి చేసుకొని కూడా తీసుకోవచ్చు. మీ బ్రేక్ ఫాస్ట్‌కి దోశ, ఇడ్లీ, ఉప్మా వంటివి ఈ చట్నీలతో తినడం ద్వారా మీరు మంచి బలిష్టమైన ఆరోగ్యాన్ని పొందగలుగుతారు.

# సినిమా న్యూస్



## బండ్ల గణేష్ స్టైల్.. ఎంగేజ్మెంట్ గిఫ్ట్స్ చూసి షాక్.. ఖరీదు ఎంతంటే?






టాలీవుడ్ సెన్సేషనల్ ప్రొడ్యూసర్ బండ్ల గణేష్ ఇంట్లో ఇప్పుడు పెళ్లి సందడి అంబరాన్నంటుతోంది. ఆయన కుమార్తె జనని నిశ్చితార్థం రీసెంట్‌గా చాలా గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ వేడుకలో అందరినీ ఆశ్చర్యపరిచింది మాత్రం అతిథులకు ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్స్. ఒక్కో గిఫ్ట్ విలువ వింటే సామాన్యులు షాక్ అవ్వాల్సిందే. ఎంగేజ్‌మెంట్ కే ఈ రేంజ్ లో ఉంటే, ఇక పెళ్లి ఏ స్థాయిలో ఉంటుందో అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఆ విశేషాలు చూద్దాం .. బండ్లన్న ఇంట్లో పెళ్లి బాజాలు: టాలీవుడ్‌లో తనదైన మాటలతో, సినిమాలతో ఎప్పుడూ వార్తల్లో ఉండే బండ్ల గణేష్ ఇప్పుడు తన కూతురి పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారు. జనని త్వరలోనే సూర్యతేజ అనే అబ్బాయితో ఏడడుగులు వేయబోతోంది. వీరి నిశ్చితార్థ వేడుక హైదరాబాద్‌లోని ఒక ప్రముఖ హోటల్‌లో చాలా వైభవంగా జరిగింది. సినీ రంగంతో పాటు రాజకీయ ప్రముఖులు, కూడా ఈ వేడుకకు తరలివచ్చారు. అతిథుల కోసం అదిరిపోయే గిఫ్ట్స్: సాధారణంగా పెళ్లిళ్లలో తాంబూలం లేదా చిన్న చిన్న బహుమతులు ఇస్తుంటారు. కానీ బండ్ల గణేష్ మాత్రం తన స్థాయికి తగ్గట్టుగా చాలా వెరైటీగా ఆలోచించారు. తన కూతురి ఎంగేజ్‌మెంట్‌కు వచ్చిన అతిథులకు ఎవరూ ఊహించని విధంగా ఖరీదైన 'రిటర్న్ గిఫ్ట్స్' ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ గిఫ్ట్ బాక్స్‌కు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.  5 వేల రూపాయల బిర్యానీ హండీ: ఈ వేడుకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ దాదాపు 5 వేల రూపాయల విలువ చేసే గిఫ్ట్ ప్యాక్ అందించారట. ఇందులో 'బర్గనర్' అనే ఆస్ట్రియన్ బ్రాండ్‌కు చెందిన ఒక నాణ్యమైన బిర్యానీ హండీ ఉంది. అది కూడా సుమారు 5 కిలోల సామర్థ్యం కలదని తెలుస్తోంది. దాంతో పాటు ఒక స్వీట్ బాక్స్, ఒక బ్లౌజ్ పీస్ కూడా ఆ గిఫ్ట్ బాక్స్‌లో పెట్టి అతిథులకు గౌరవంగా అందజేశారు. ప్రముఖుల సమక్షంలో వేడుక: ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మెగాస్టార్ చిరంజీవి వంటి దిగ్గజాలు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ముఖ్యంగా బండ్ల గణేష్ రాజకీయంగా, సినీ పరంగా అందరితో మంచి సంబంధాలు కలిగి ఉండటంతో ఈ వేడుక చాలా సందడిగా సాగింది. ఇక వచ్చిన అతిథులను రిటర్న్ గిఫ్ట్స్‌తో బండ్లన్న సర్ప్రైజ్ చేయడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అల్లుడు ఎవరో తెలుసా?: బండ్ల గణేష్ కాబోయే అల్లుడు సూర్యతేజ చిలుకూరి కుటుంబానికి పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ఉన్నాయని సమాచారం. అబ్బాయికి కూడా కోట్లలో ఆస్తులు ఉన్నట్లు తెలుస్తోంది. సూర్యతేజ ప్రస్తుతం ఏ రంగంలో ఉన్నారు అనే దానిపై ఇంకా పూర్తి వివరాలు తెలియనప్పటికీ, బండ్లన్న తన కూతురి కోసం ఒక గొప్ప సంబంధాన్ని వెతికి పట్టుకున్నారని ఫ్యాన్స్ అంటున్నారు. ఏది చేసినా 'రాయల్' గా చేయడమే బండ్ల గణేష్ స్టైల్ అని మరోసారి నిరూపితమైంది.



## డైరెక్టర్ గా లావణ్య.. సతీ లీలావతిపై లావణ్య నెక్స్ట్ లెవెల్ కాన్ఫిడెన్స్!

టాలీవుడ్‌లో కంటెంట్‌తో పాటు క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌కు ప్రాధాన్యం పెరుగుతున్న ఈ సమయంలో, ప్రేక్షకులకు నవ్వులు పంచే మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా సతీ లీలావతి సిద్ధమవుతోంది. ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమాలో లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్ వంటి సినిమాలతో గుర్తింపు పొందిన తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రిలీజ్‌కు ముందు చిత్ర బృందం ప్రమోషన్స్‌ను వేగవంతం చేయగా, హీరోయిన్ లావణ్య త్రిపాఠి మీడియాతో పలు ఆసక్తికర విషయాల్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడు తూ, సతీ లీలావతి చిత్రంపై తనకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. ఇప్పటికే సినిమా చూసిన ఆమె, ఇది పూర్తిగా ఎంటర్‌టైనింగ్‌గా ఉండబోతోందని, ముఖ్యంగా కామెడీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుందని చెప్పారు. షూటింగ్ సమయంలోనే తాను గర్భవతిని అని తెలిసిందని, అయినప్పటికీ టీమ్ సపోర్ట్‌తో ఎలాంటి ఇబ్బందులు లేకుండాపనిని పూర్తి చేసుకున్నానని వెల్లడిం చారు. ప్రతి రోజూ షూటింగ్ తర్వాత హాస్పిటల్‌కి వెళ్లి చెకప్ చేయిం చుకోవాల్సి వచ్చిందని, కొన్ని సీన్స్ లో శారీరకంగా కష్టమైనా, పాత్ర కోసం ఎంతో కట్టుబాటుతో పనిచేశానని చెప్పారు. ఇకపై ఇలాంటి పరిస్థితుల్లో షూటింగ్‌లకు విరామం ఇవ్వాలని నిర్ణయించుకున్నానని కూడా పేర్కొన్నారు. ఈ సినిమాలో తాను డైరెక్టర్ పాత్రలో కనిపిస్తానని, కథలో వినోదం, భావోద్వేగాలు సమపాళ్లలో ఉంటాయని లావణ్య వివరించారు. మంచి మెసేజ్ ఉన్నప్పటికీ, అది ఎక్కడా క్లాస్ పీకుతున్నట్టు అనిపించదని, ప్రేక్షకులు సహజంగా కనెక్ట్ అయ్యేలా కథనం ఉంటుందని అన్నారు. తన మేనేజర్‌తో కలిసి సినిమా చూసేటప్పుడు అనేక సన్నివేశాల్లో నవ్వులు ఆపుకోలేకపోయామని చెప్పడం, సినిమాలోని కామెడీ లెవెల్‌ను సూచిస్తోంది. యాక్షన్ సీక్వెన్స్‌లలో కూడా తొలిసారి పాల్గొన్నానని, ముఖ్యంగా ఒక ఫైట్ సీన్‌లో కాస్త ఇబ్బంది అనిపించినా, ఆ అనుభవం కొత్తగా అనిపించిందని లావ ణ్య చెప్పారు. పర్సనల్ లైఫ్ పై మాట్లాడిన లావణ్య, తాను ప్రస్తుతం భర్త వరుణ్‌తో పాటు కుటుంబంతో సంతోషంగా గడుపుతున్నానని తెలిపారు. సినిమా కథలో చూపిన రిలేషన్‌షిప్‌లకు రియల్ లైఫ్ లో పోలికలు ఉండవని, అలాంటి పరిస్థితులు ఎవరికీ రాకూడదని అభిప్రాయపడ్డారు. తన కెరీర్ విషయంలో ప్రస్తుతం కొంత గ్యాప్ తీసుకుని, కుటుంబానికి సమయం కేటాయించాలని భావిస్తున్నానని వెల్లడించారు. అలాగే, ఫ్యూచర్ లో వరుణ్‌తో కలిసి నటించే అవకాశం వస్తే తప్పకుండా ఆలోచిస్తానని చెప్పారు. సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించి కూడా లావణ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రామ్ చరణ్ ట్రైలర్‌ను రిలీజ్ చేయడం ద్వారా సినిమాకు మంచి రీచ్ వచ్చిందని, ఆయనెప్పుడూ సపోర్టివ్‌గా ఉంటారని పేర్కొన్నారు. చిరంజీవి కూడా తమలాంటి కొత్త ప్రాజెక్ట్‌లను ఎంకరేజ్ చేస్తారని తెలిపారు. కోయాక్టర్ దేవ్ మోహన్ టాలెంట్ ను ప్రశంసించిన ఆమె, తాను కూడా ఈ సినిమాలో సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు ట్రై చేశానని చెప్పారు. మొత్తానికి సతీ లీలావతి సినిమా హాస్యంతో పాటు హృదయాన్ని తాకే అంశాలను మిళితం చేసిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కమల్ హాసన్ క్లాసిక్‌తో పోల్చకూడదని స్పష్టం చేసిన లావణ్య, తమ సినిమా ప్రత్యేకమైన వినోదాన్ని అందిస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. రిలీజ్ కు ముందు నుంచే మంచి బజ్ సంపాదించిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద ఎలా మెప్పిస్తుందో చూడాలి.

## నల్ల చీరలో పాయల్ హొయలు



సినీ పరిశ్రమలో ఎప్పుడూ లైమ్ లైట్ లో ఎలా ఉండాలో..ప్రేక్షకుల దృష్టిని ఎలా ఆకర్షించాలో పాయల్ రాజ్‌పుత్‌కు తెలిసినంతగా మరెవరికీ తెలియదేమో!. సోషల్ మీడియాలో నిరంతరం యాక్టివ్‌గా ఉండే ఈ భామ తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను ఊపేస్తున్నాయి. బ్లాక్ అండ్ గోల్డ్ లైనింగ్ శారీలో పాయల్ మెరిసిపోతున్న తీరు నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తోంది. అందమైన ఎక్స్‌ప్రెషన్స్‌తో ఈ యంగ్ బ్యూటీ ప్రదర్శించిన హొయలు కుర్రకారును విపరీతంగా ఆకర్షిస్తున్నాయి. ఎంపిక చేసిన బ్లాక్ శారీపై గోల్డ్ షైన్ పాయల్ లుక్ ని ఎలివేట్ చేసిందనే ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ డిజైనర్ శారీలో పంజాబీ సోయగం లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. పాయల్ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా.. తన మనసులోని భావాలను కూడా అంతే నిజాయితీగా ఓపెనవుతుంది. ఇటీవల ఒక సినిమా ప్రమోషన్స్ సందర్భంగా తెలుగు మీడియా తన దివంగత తండ్రి గురించి అడిగిన ప్రశ్నకు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో కన్నీటి పర్యంతమై అక్కడి నుండి నిష్క్రమించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. పాయల్ ఎంత సెన్సిటివ్.. ఉద్వేగభరితమైన వ్యక్తి అనేదానికి ఈ ఘటన ఒక ఉదాహరణగా నిలిచింది. అయితే తన వృత్తిగత కట్టుబాట్లకు ప్రాధాన్యతనిస్తూ పాయల్ తన కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తోంది. టాలీవుడ్‌లో ఎలాంటి గాడ్ ఫాదర్ లేకుండానే పాయల్ తన స్వయంకృషితో అవకాశాలను అందుకుంటోంది. అవకాశాలు ఉన్నా లేకపోయినా ఎప్పుడూ ఆశావహ దృక్పథంతో తనను తాను ఒక ఉత్తమ నటిగా మలుచుకునేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కెరీర్ విషయంలో ఎంతో ప్రయోగాత్మక ఆలోచనలతో ముందుకు సాగే పాయల్.... గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా ఎంచుకుంటూ తనదైన ముద్ర వేస్తోంది. ప్రస్తుతం పాయల్ ధరించిన చీర కట్టుపై ఇంటర్నెట్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇక పాయల్ రాజ్‌పుత్ నటిస్తున్న తదుపరి చిత్రాల విషయానికి వస్తే.. ఈ బ్యూటీ ప్రస్తుతం -గోల్‌మాల్- ..-కిరాతక- వంటి ఆసక్తికరమైన ప్రాజెక్టులలో భాగమైంది. -గోల్‌మాల్- చిత్రం ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇది ఒక పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే -కిరాతక- సినిమా కూడా తన కెరీర్‌లో ఒక విభిన్నమైన చిత్రంగా నిలుస్తుందని సమాచారం. ఈ రెండు సినిమాలు 2026 ద్వితీయార్థంలో లేదా ఏడాది చివరలో విడుదలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి పాయల్ రాజ్‌పుత్ తన జీవితంలోని కీలకమైన వ్యక్తిగత, వృత్తిగత వ్యవహారాలను బ్యాలెన్స్ చేస్తూ నటిగా నిరూపించుకునే దిశగా దూసుకుపోతోంది. ఓ పక్క తన తండ్రి జ్ఞాపకాలతో కూడిన ఉద్వేగం..మరోవైపు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసే ఫోటో షూట్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలుస్తోంది. విభిన్నమైన కథాంశాలతో రూపొందుతున్న తన తదుపరి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటాయో చూడాలి.

# ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# సిఎం పర్యటనలతో ట్రాఫిక్ చిక్కులు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాన్వాయ్ కోసం ప్రజల పనులకు ఆటంకం కలిగించవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎదురుగా వచ్చే వాహనాలను కూడా ఆపి ఇబ్బంది పెట్టొద్దని సూచించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. సీఎం ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తం గా పోలీస్ కమిషనర్లతో డీజీపీ సీవీ ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యలపై క్షేత్రస్థాయి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం త్వరలో 'ట్రాఫిక్ బ్యూరో' ఏర్పాటు చేస్తున్నట్లు డీజీపీ ప్రకటించారు. కాన్వాయ్ వెళ్లే సమయంలో ట్రాఫిక్ పూర్తిగా ఆపకుండా సింగిల్ లైన్‌లో వాహనాలు పంపే ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించారు. రద్దీ సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు డీజీపీ సూచించారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని డీజీపీ ఆదేశించారు. వర్షాకాలం ముందు.. నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బందిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని.. ఔటర్ రింగ్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ నివారణపై దృష్టి సారించాలన్నారు. ఐఎస్‌డబ్ల్యూ, సీఎస్‌డబ్ల్యూ విభాగాలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతల విభాగం కూడా ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం అవ్వాలని అధికారులకు డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

మొదటిపేజీ తరువాయి

ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు.ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్న వేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి

చేపట్టను న్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

# రైతు డిక్లరేషన్ .. ఓ బోగస్ పత్రం

మొదటిపేజీ తరువాయి



ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటామన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

మొదటిపేజీ తరువాయి

పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ ప్రక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు ప్రక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ

## - బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి - మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

హైదరాబాద్, మే 6 : రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు.సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపో కూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతులను ముంచి.. ఇప్పుడు మొసలి కన్నీరు

మొదటిపేజీ తరువాయి

చేసిన వ్యాఖ్యలపై హనుమ కొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేటీఆర్ వ్యాఖ్యలు 'దయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని ఎద్దేవా చేశారు. బుధవారం జరిగిన బీఆర్ఎస్ రైతు సంగ్రామ సదస్సుపై నాయిని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఒక నకిలీ విత్తనాలు అమ్మే ముఠా అని, వారి హయాంలో 7 వేల మంది రైతులు మరణించారని ఆయన గుర్తుచేశారు. రైతులపై ఎఫ్ఐఆర్ చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, రైతులను నట్టేట ముంచిన చరిత్ర వారిదని ధ్వజమెత్తారు. ధరణి పోర్టల్‌ను అడ్డంపెట్టుకుని రాష్ట్ర సంపదను దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ మాట్లాడుతూ' స్క్రిప్ట్ రాసిస్తే చదవడం కాదు, దమ్ముంటే ఆధారాలతో మాట్లాడాలి. రాహుల్ గాంధీని విమర్శించే స్థాయా నీది?. ఒకప్పుడు మీ కుటుంబం సోనియా గాంధీ చుట్టూ తిరిగారు. కేటీఆర్ వెంట ఉన్న వాళ్లంతా దోపిడీదా రులే.. నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హనుమకొండ చౌరస్తాకు వస్తావా? రైతులను నట్టేట ముంచింది బీఆర్ఎస్. నా ప్రశ్నలకు కాదు, ముందు నీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వు' అని అన్నారు.

# మక్కలు కొని రైతులను ఆదుకోండి: ఎమ్మెల్యే

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జగిత్యాల, మే 6 : మీకు పాదాభివందనం చేస్తాం. దయచేసి మక్కలు కొనండి అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అధికారులను వేడుకున్నారు. కొన్ని రోజులుగా కల్లాల్లోనే మక్కలు పేరుకుపోవడం, వర్షాలకు తడిసి ముద్దవుతుండంతో ఆయన మక్కజొన్న కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ డీఎంకు ఫోన్ చేసి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సంజయ్ రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

మొదటిపేజీ తరువాయి

శివధర్ రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి బి. సుమతి, ఐజిపి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్

మొదటిపేజీ తరువాయి

వచ్చిందని, పలు పార్టీలుకూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది. టీవీకే అధినేత విజయ్ తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్గేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవికే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణస్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు.సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నామినేటెడ్ పోస్టులు భర్తీ

మొదటిపేజీ తరువాయి

కార్పొరేషన్ చైర్మన్: గట్టు తిమ్మప్ప, యాదవ కార్పొరేషన్ చైర్మన్: రఘునాథ్ యాదవ్, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్: గుంజా రేణుక హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్: దూడెం వెంకట రమణ, లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్: చరణ్ కౌశిక్,తెలుగు అకాడమీ చైర్మన్: ప్రొఫెసర్ వెంకట రమణ, వాషర్ మెన్- డాక్టర్ అజయ్ కుమార్ గీత కార్మిక-చంద్ర శేఖర్ గౌడ్,పెరిక-గొంగరి వెంకటేశర్లు, మేర-సంగ వెంకట్ రాజం,మున్నూరు కాపు-బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, పద్మశాలి-గూడూరి శ్రీనివాస్, వెలమ-జువ్వాడి నర్సింగ్ రావు ఉన్నారు.

# రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచే శారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుం టే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# ఆయిల్ పామ్ సాగుతో బంగారు భవిష్యత్తు

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

వనపర్తి, మే, 6 : తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో రైతు వారంలో భాగంగా వనపర్తి జిల్లా కేంద్రం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఉద్యాన పంటల సాగు-ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పంపుదల-ప్రత్యామ్నాయ పంటల సాగు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ అత్యధిక వంటనూనె దిగుబడి నిచ్చే పంటలలో ఆయిల్ ఫామ్ ప్రధానమైనదని తెలిపారు. ఆయిల్ ఫామ్ ఎక్కువగా మలేషియా దేశంలో పండిస్తారని మలేషియా దేశం భూమధ్యరేఖకు దగ్గర ఉండడంతో ఆ దేశంలో వాతావరణం ఆయిల్ ఫామ్‌కు అనుకూలంగా ఉం డడంతో ఎక్కువగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని తెలిపారు. వంట నూనెను అత్యధికంగా ఎగుమతి చేసే దేశం మలేషియా అని తెలిపారు. వంట నూనెను అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశం భారతదేశం అని తెలిపారు. భారతదేశంలో జనాభా అధికంగా పెరగడంతో ఆయిల్ కొరత ఎక్కువ అవుతుందని అందుకు మనం ఆయిల్ ను ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం కాబట్టి మన దేశం లోనే ఆయిల్ ఫామ్ సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందనే ఉద్దేశంతో భారత ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఇచ్చి మరి ఆయిల్ ఫామ్ సాగుకు సహకరిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు చెట్లు పెట్టటానికి గుంతలు తీయడం, డ్రిప్ సిస్టం, పంట పండినంక రవాణా సౌకర్యం, పంటకు కావాల్సిన ఎరువులు అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలుగా కోకో, జాజికాయ వంటి ఉద్యాన పంటలను సాగు చేయడం ద్వారా రైతులు ఏడాది పొడవునా అధిక, సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చు అని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసిన మూడు సంవత్సరాల తర్వాత పంట వస్తుందని, గెల కోసిన 24 గంటల్లో ప్రాసెసింగ్ ఫ్యాక్టరీకి తరలించే విధంగా రైతులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు భవిష్యత్తులో మంచి డిమాండ్ ఉంటుందని అన్నారు ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రోత్సహిస్తోంది కాబట్టి రైతులు పంట మారుస్తూ మొక్కజొన్న, పత్తి, ఆముదం, కూరగాయలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. సంకిరెడ్డి పల్లె మరియు బీచ్ పల్లి దగ్గర నూతన ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ లను త్వరలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. రైతుల అభివృద్ధి కోసం అనేక పథకాల కల్పన చేస్తూ,రైతును రాజును చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో రైతు కమిషన్ నెంబర్ భవాని రెడ్డి, రిటైర్డ్ వ్యవసాయ అధికారి కృపాకర్ రెడ్డి, వనపర్తి జిల్లా హార్టికల్చర్ అధికారి విజయభాస్కర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి శాస్త్రవేత్త,మోజర్ల ఆర్టికల్చర్ ప్రిన్సిపాల్ వీణ జోషి, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, బాల్ రాజు,సిరివాటి సురేష్ , పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,వనపర్తి జిల్లా రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.



# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి - సిపిఐ నిరసన

## పేదలపై పెనుభారం మోపిన కేంద్రం: ప్రవీణ్ కుమార్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




జయశంకర్-భూపాలపల్లి, మే 6 : పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎన్నికల అనంతరం పేద, మధ్యతరగతి ప్రజలపై భారీ భారం మోపిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరగడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ప్రస్తుతం సిలిండర్ ధరలు రూ.3500కు చేరడం వల్ల చిన్న వ్యాపారులు, హోటల్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో కేంద్రం విఫలమైందని, దాని ప్రభావంతో నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల జీవనం భారంగా మారిందని విమర్శించారు. గ్యాస్ ధరల పెరుగుదలతో ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగాయని, చిన్న హోటళ్లలో టిఫిన్ ధరలు గణనీయంగా పెరిగినట్లు ఉదాహరణలు ఇచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయని పేర్కొంటూ, వెంటనే ధరలు తగ్గించకపోతే దేశవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్, బూడిద తిరుపతి, ఎండియాకు పాషా, గోలి లావణ్య, పల్లెల రజిత, పొనగంటి లావణ్య, గడ్డం సరూప, గంప రాజు, సమ్మయ్య, గోనాల తిరుపతి, కుమార్, పాండవుల తిరుపతి, ధరావత్, చిట్యాల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, మే 6 : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీవాణి ను, కోర్టు కార్యాలయంలో పూలమొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు సమావేశమయ్యి పలు అంశాలపై చర్చించారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఐటీడీఏ పీవో


(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



నిర్మల్, మే 06 : నిర్మల్ కలెక్టర్ ఛాంబర్ లో ఐటీడీఏ పీవో మంద మకరందు బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు సమావేశమై జిల్లాలో ఐటీడీఏ పరిధిలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా అంశాలపై చర్చించారు.

# నేలకొరిగిన భారీ వృక్షం, తప్పిన పెను ప్రమాదం

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



లక్షెట్టిపేట, మే 6 : లక్షేటిపేట మండలంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన, వర్షాలు,ఈదురు గాలులకు భారీ వృక్షాలు నేలకొరిగాయి, అకాల వర్షాల వల్ల రేకుల షెడ్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకోరగడం వంటి సంఘటనలు జరిగాయి. దింతో మంగళవారం అర్ధరాత్రి నుండి విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. లక్షేటిపేట మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో గల 100ఏళ్ల నాటి భారీ వృక్షం నేలకోరిగింది. తాసిల్దార్ కార్యాలయం కావడంతో నిత్యం జన సందోహం ఉండడం మాములే, ఇది అర్ధరాత్రి జరగడంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది.

# కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ షాహిద్ అలి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



లక్షెట్టిపేట, మే 06 : కాంగ్రెస్ పార్టీ లక్షేటిపేట మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడిగా సయ్యద్ షాహిద్ అలీ నియుమితులయ్యారు. మంగళవారం మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా నియమక పత్రాన్ని అందజేశారు. అనంతరం షాహిద్ అలీ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి తనను మున్సిపాలిటీ అధ్యక్షుడిగా నియమించినందుకు ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో అందరిని కలుపుకుపోతూ పార్టీ బలోపేతానికి తన సాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. అలాగే పార్టీలో కష్టపడిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.




# భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి వేగం పెంచాలి

## తహసీల్దార్లకు కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

జయశంకర్-భూపాలపల్లి, మే 6 : పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు. బుధవారం ఐడీఓసి కార్యాలయంలో భూ భారతి, సాదా బైనామా, బల్క్ భూ సమస్యలపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సూచించారు. సాదా బైనామా కేసుల్లో కూడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేసి, ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని పలు మండలాల్లో ఉన్న బల్క్ ల్యాండ్ సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ బాలకృష్ణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి అదనపు స్థలాలు సమకూర్చుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

నిర్మల్, మే 6 : జిల్లాలో ధాన్యపు సంచులు నిల్వ చేయడానికి ముందు జాగ్రత్తగా అదనపు స్థలాలు సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం సారంగాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు గోదామును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదామును వెంటనే సిద్ధం చేయాలన్నారు. అవసరమైతే అదనంగా ధాన్యపు సంచులు నిలువ చేయడానికి స్థలాలను అన్వేషించాలని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ధాన్యాన్ని అమ్మేందుకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. సిసి కెమెరాలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారి, మేనేజర్ లు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలను అనుసరించండి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

ఆసిఫాబాద్, మే 6 : కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల్ కేంద్రం లో జగద్జనని జగదాంబదేవి సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ తపస్వి డా!!రామారావ్ మహారాజ్ ల భోగ్ భండార్ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా బంజారా సేవా సంఘ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న పొవరా దేవి పిటాధిపతి బాబూసింగ్ మహారాజ్ కార్యక్రమంలో పాల్గొని లింగాపూర్ గ్రామస్తుల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్నారు. లింగాపూర్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ అనుసరించిన విధానాలను అనగా ఇతరులతో మర్యాదగా ఉండాలని, అబద్ధాలు చాడీలు చెప్పవద్దని, దొంగతనాలు చేయవద్దని, గుడుంబా తాగవద్దని పెళ్లిళ్లలో,శుభకార్యాలలో అధిక ఖర్చులు తగ్గించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమం లో లింగాపూర్ గ్రామం నాయక్ రాథోడ్ కిరణ్ నాయక్, కారోబారి రాథోడ్ శివలాల్, సర్పంచ్ జాదవ్ రాజశేఖర్ మందిరం పూజారి రాథోడ్ మంగులాల్ మహారాజ్,మాజీ ఏం పి టీ సి లు, రాథోడ్ బలరాం, జాదవ్ గణపత్, మాజీ సర్పంచ్ లు రాథోడ్ రమేష్, జాదవ్ జాదూ, రాథోడ్ సుమలత ఈశ్వర్, గ్రామస్తులు రాథోడ్ వినోద్,జాదవ్ రమేష్ బానోత్ హసీరామ్, జాదవ్ గణేష్, జాదవ్ లక్ష్మణ్,జాదవ్ ప్రమేష్, జాటోత్ నాందేవ్,జాదవ్ పృథ్వీరాజ్, దేవిదాస్ ధర్మ ప్రచారకర్త, రాథోడ్ భీంరావ్ మహారాజ్, ఆడే నరేందర్ మహారాజ్, రాథోడ్ మనోజ్ జాదవ్ అర్జున్, జాటోత్, దవిత్, జాదవ్ రవీందర్,బానోత్ సేసేరావ్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ కె.హరిత

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



ఆసిఫాబాద్, మే 6 : జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో మన ఇసుక వాహనం అమలు పై సంబదిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటి సమావేశనికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లలో అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు మన ఇసుక వాహనం ఆన్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరపరా ఏప్రిల్ 1 నుండి జిల్లా లో పకడ్బందిగా అమలు అవుతుదని కలెక్టర్ అన్నారు ఏప్రిల్ మాసములో మన ఇసుక వాహనం ద్వారా 6852 ట్రాక్టర్ల ఇసుక తరలించడం ద్వారా ప్రభుత్వానికి 18 లక్షల 50 వేల 978 రూపాయలు మే మసమము 5వ తేది వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా 2 లక్షల 48వేల 691 రూపాయులు ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందన్నారు జిల్లాల్లో 27 చోట్ల ఇసుక రిచ్ లు వున్నాయని అక్కడి నుండి ఇసుకను బుకింగ్ ద్వారా తీసుకోవచ్చున్నారు అనుమతి లేకుండా ఇసుక తరలించే వారి పై నిఘా వుంచాలన్నారు రాత్రి పుట తనిఖీలు చేపట్టాలన్నారు మన ఇసుక వాహనం విధానమును ఇంకా పటిష్టంగా అమలు చేయాలన్నారు డ్రోన్ ద్వారా వాగులలో అక్రమంగా ఇసుకను తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమములో పోలీస్, రెవెన్యు, గనుల శాఖ ,భూగర్బ నీటి వనరుల శాఖ, మిషన్ భగిరత ,నీటి పారుదల శాఖ పంచాయత్ రాజ్ శాఖల, అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.




# అత్యాషాకు వెళ్ళి ఆర్థికంగా నష్టపోవద్దు

## పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)

మెదక్, మే 06 : అత్యషకు వెళ్ళి ఆర్థికంగా నష్ట పోవద్దని సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్నపేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా,మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలకు సైబర్ నేరాలు, దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు,ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం,బ్యాంకు ఖాతా వివరాలు,ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. అరుగాలం కష్టించి పండించిన ధాన్యం విక్రయించిన డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం వేయడంతో సైబర్ నేరగాళ్ళు లేని పోనీ లింకులు పంపుతూ, వ్యక్తిగత సమాచారం రాబట్టెందుకు కుతంత్రాలు పన్నుతారని జాగ్రతగా ఉండాలని సూచించారు. రైతులు తెలిసి తెలియక సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి డబ్బులు పొడగొట్టు కుంటున్నారని,ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్స్టేషన్‌నుసంప్రదించాలని సూచించారు.నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు, వివిధ గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ బిజిలి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## - చిన్నారి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పాల్ కరుణాకర్

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)




ఖానాపూర్, మే 6 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ బిజిలి పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలు లబ్ధి పొందాలని చిన్నారి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పాల్ కరుణాకర్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామంలో పీఎం సూర్య ఘర్ బిజిలి పథకం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉపయోగం, వినియోగం పై రైతులకు, ప్రజలకు అవగాహన కలుగజేశారు. ఈ పథకానికి 78,000 సబ్సిడీ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. గృహ అవసరాలకు వినియోగించుకోగా, అదనపు విద్యుత్తును విద్యుత్ శాఖకు విక్రయించుకోవడానికి, తద్వారా ఆర్థిక లబ్ధి పొందడానికి కూడా అవకాశం ఉంటుందని వివరించారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జక్కుల నరసయ్య ,జక్కుల చంద్రకళ, మద్దెలపల్లి రాజ్ కుమార్ ,మద్దెలపల్లి మహేందర్ ,రాములు, పలువురు పాల్గొన్నారు.

# మృతి చెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలి

## - బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి

(ప్రజాలక్ష్యం ప్రతినిధి)



లక్షెట్టిపేట, మే 06 : లక్షేటిపేట మండలంలో మృతి చెందిన రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం తరపున వారికి 50 లక్షల రూపాయల ఎక్సగ్రెషియో చెల్లించాలని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి లక్షేటిపేట మండలంలో కురిసిన అకాల వర్షానికి తాము పండించిన వరి ధాన్యని వర్షం బారినుండి కాపాడుకోవడానికి వెళ్లి ప్రమాదవ శాత్తు గోడ కూలి మృతి చెందిన రైతులు గండరాపు వెంకటేష్, తనుగుల అభిరామ్, తనుగుల నాగరాజు, నెల్కి లచ్చన్న అనే నలుగురు రైతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తు మున్సిపాలిటీ పరిధిలోని ఊత్కూర్ చౌరస్తా వద్ద గల జాతీయ రహదారిపై మృతుల కుటుంబ సభ్యులతో కలిసి రాస్తారోకో నిర్వహించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రభుత్వం వరి దాన్యం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేసి నెల రోజులు కావస్తున్నా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయడం లేదని, అవి కొనుగోలు సెంటర్లలో ములుగుతున్నాయని అన్నారు. అకాల వర్షాలకు రైతులు తమ వరి ధాన్యాన్ని కాపాడుకోలేక నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే రైతుల వద్ద నుండి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు. మృతి చెందిన రైతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by **KORUKANTI MANIDEEP PATEL,** Printed at SRI BALAJI PRINTING PRESS, H.No. 4-4-/85, Thilak Road, Karimnagar, Telangana - 505001 and Published at H.No.2-6-242, Ist Floor, Bus stand to Wesly Church Road, Mukarampura, Karimnagar, Karimnagar (Dist.), Telangana-505001, Editor: **GOLI SAMMI REDDY.** RNI.No.TELTEL/2010/35941. Cell: 9394322782, email: prajalakshyam@gmail.com